నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com ఎడిటర్:బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 27-6-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :29 సంచిక: 248 పేజీలు:6 వెల: రూ.1/-

రాష్ట్రపతి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి.. ఉన్నతాధికారులతో సమీక్షలో సీఎస్ శాంతికుమారి

హైదరాబాద్, జూన్ 26:రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జూలై 4న హైదరాబాద్‌లో పర్యటించనున్నారని, అందుకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై డీజీపీ అంజనీ కుమార్‌తోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎస్ సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ జూలై 4న సాయంత్రం అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ఉత్సవాల్లో రాష్ట్రపతి పాల్గొంటారని చెప్పారు. అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. రోడ్ల మరమ్మతులు, బారికేడింగ్ చేపట్టాలన్నారు. విస్తృత బందోబస్తు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, వైద్య బృందాలను నియమించాలని, పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు.

ప్రొటోకాల్‌ను అనుసరించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎస్ పేర్కొన్నారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సునీల్ శర్మ, అర్వింద్ కుమార్, హోమ్ శాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్, ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, ప్రభుత్వ కార్యదర్శులు శేషాద్రి, శ్రీనివాస రాజు, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, రంగారెడ్డి కలెక్టర్ హరీష్, సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ బీ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా నైరుతి..! తెలంగాణలో మరో రెండు రోజులు వానలు..!

హైదరాబాద్, జూన్ 26:। నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతుండడంతో రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో ఇప్పటికే పలుచోట్ల భారీ వర్షాపాతం నమోదైంది. రాగల రెండు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదవుతుందని చెప్పింది. సోమవారం నుంచి మంగళవారం ఉదయం వరకు కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జిల్లాల్లో ఉరుము, మెరుపులతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

మంగళవారం నుంచి బుధవారం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో వానలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాల్లో ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. ఇవాళ ఉదయం నుంచి ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, ములుగు, మంచిర్యాల, మెదక్ జిల్లాల్లో మోస్తరు వర్షాపాతం నమోదవగా.. పలు జిల్లాల్లో తేలికపాటి జల్లులు కురిశాయని టీఎస్ డీపీఎస్ వివరించింది.

గుడ్‌న్యూస్ చెప్పిన టీఎస్ఆర్టీసీ- ముందస్తు రిజర్వేషన్ చార్జీలు తగ్గింపు..!

హైదరాబాద్, జూన్ 26: సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఆర్థిక భారం తగ్గించడానికి ముందస్తు రిజర్వేషన్ చార్జీలను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) సవరించింది.

ముందస్తు రిజర్వేషన్ సదుపాయం ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ, ఏసీ సర్వీసుల్లో చార్జీలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది.ఎక్స్‌ప్రెస్, డీలక్స్ సర్వీసుల్లో 350 కిలో మీటర్లలోపు రూ.20గా, 350 ఆపై కిలోమీటర్లకు రూ.30గా చార్జీని నిర్ణయించింది. సూపర్ లగ్జరీ ఏసీ సర్వీసుల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకుంటే రూ.30వసూలు చేయనుంది.

టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ముంద రిజర్వేషన్ మంచి స్పందన ఉందని టీఎస్ఆర్టీసీ ఛైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ప్రతి రోజు సగటున 15 వేల వరకు ముందస్తుగా ప్రయాణికులు టికెట్లు రిజర్వేషన్ చేసుకుంటున్నారు. వారికి ఆర్థిక భారం తగ్గించేందుకు ముందస్తు రిజర్వేషన్ చార్జీలను తగ్గించామని చెప్పారు. ఈ వసతిని ప్రయాణికులంతా ఉపయోగించుకుని.. సంస్థను ఆదరించాలని టీఎస్ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ కోరారు.

జగిత్యాలలో మరో కొత్త మండలం

కరీంనగర్, జూన్ 26: జగిత్యాల మరో కొత్త మండలం ఏర్పాటైంది. బండలింగాపూర్ గ్రామం మండల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అయ్యింది. మెట్‌పల్లిలోని పది గ్రామాలతో బండలింగాపూర్ మండలంగా ప్రతిపాదించింది. 15 రోజుల్లో అభ్యంతరాలు, విసతులకు ప్రభుత్వం గడువు ఇచ్చింది. ప్రస్తుతం జగిత్యాల జిల్లాలో 18 ఉండగా.. 380 గ్రామాలున్నాయి. మరో వైపు సంగారెడ్డి నుంచి కామారెడ్డి జిల్లాకు బాబులగాం గ్రామాన్ని బదలాయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

నేటి కందం- నేటికి అందం

(27-6-1693 మొట్టమొదటి మహిళా పత్రిక)
Ladies Mercury (ప్రచురింపబడిన రోజు..)
సెల్:9494481210
-రాధశ్రీ

సోలాపూర్‌లో సీఎం కేసీఆర్‌కు ఘనస్వాగతం

హైదరాబాద్, జూన్ 26: ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మహారాష్ట్ర పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం సోలాపూర్‌కు చేరుకున్నారు. రెండు రోజుల పర్యటన కోసం ఇవాళ ఉదయం హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంలో రెండు ప్రత్యేక బస్సులు, భారీ కార్ల కాన్వాయ్‌తో బయలుదేరి వెళ్లిన విషయం తెలిసిందే. మధ్యాహ్నం ధారాశివ్ జిల్లా ఒమర్గాలో మధ్యాహ్నం భోజనం చేశారు. ఆ తర్వాత సాయంత్రం సోలాపూర్‌కు చేరగా.. ముఖ్యమంత్రికి బీఆర్ఎస్ నేతలు ఘన స్వాగతం పలికారు. సీఎం కేసీఆర్ రాత్రి సోలాపూర్‌లోనే బస చేయనున్నారు.

మంగళవారం ఉదయం 8 గంటలకు పండరీపురానికి బయలుదేరి వెళ్తారు. అక్కడ రుక్మిణీ సమేత విఠేశ్వరస్వామివారిని దర్శించుకుంటారు. ఆ తర్వాత సోలాపూర్ జిల్లా సర్కోలి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరవుతారు. జిల్లా నేత భగీరథ్ బాల్కే సహా పలువురు నాయకులు సీఎం సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతారు. ఆ తర్వాత ధారాశివ్ జిల్లాలో కొలువుదీరిన శక్తిపీఠమైన తుల్జాభవానీ అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేస్తారు. ఆ తర్వాత హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమవుతారు. సీఎం పర్యటన నేపథ్యంలో మహారాష్ట్ర బీఆర్ఎస్ నేతలు భారీ ఏర్పాట్లు చేశారు. సీఎం వెంట మంత్రులు, ఎమ్మెల్యే, సీనియర్ బీఆర్ఎస్ నేతలు ఉన్నారు.

ఉప్పల్‌లో స్కైవాక్ టవర్‌ను ప్రారంభించిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్, జూన్ 26: హైదరాబాద్‌లో అత్యంత రద్దీ కూడళ్లలో ఒకటైన ఉప్పల్ చౌరస్తాలో పాదచారులకు ఇబ్బందులు తప్పాయి. పాదచారులు రోడ్డు దాటేందుకు నిర్మించిన స్కైవాక్ టవర్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు.

ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రూ.36.50 కోట్ల వ్యయంతో హెచ్ఎండీఏ దీనిని నిర్మించింది. ఎక్కడా రోడ్డు దాటే అవసరం లేకుండా.. అటు నుంచి ఇటు వైపు.. ఇటు నుంచి అటు వెళ్లేందుకు వీలుగా 665 మీటర్ల పొడవు, 4 మీటర్ల వర్టికల్ వెడల్పు, ఆరు మీటర్ల ఎత్తులో బస్టాపులు, మెట్రోస్టేషన్‌ను కలుపుతూ.. ఈ స్కైవాక్‌ను నిర్మించారు.

8 చోట్ల లిఫ్టులు,4 ఎస్కలేటర్స్, 6 చోట్ల మెట్ల సౌకర్యాన్ని కల్పించారు. నాగోల్ రోడ్డు, రామంతాపూర్ రోడ్డు, జీహెచ్ఎంసీ థీమ్ పార్క్, జీహెచ్ఎంసీ ఆఫీసు సమీపంలోని వరంగల్ బస్టాప్, ఉప్పల్ పోలీస్ స్టేషన్, ఉప్పల్ ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ ఎదురుగా ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను ఏర్పాటు చేశారు.

స్కైవాక్ టవర్‌తోపాటు ఉప్పల్ భగాయత్‌లోని శిల్పారామంలో నిర్మించిన కన్వెన్షన్ సెంటర్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రెట్టింపైన తలసరి ఆదాయం: మంత్రి కేటీఆర్

హైదరాబాద్, జూన్ 26: రాష్ట్రం ఏర్పడిన తర్వాత తలసరి ఆదాయం రెట్టింపయిందని మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో 3.5 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతున్నదని చెప్పారు. వరిసాగులో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తున్నామని వెల్లడించారు. హైదరాబాద్ బేగంపేటలోని ఐటీసీ కాకతీయ హోటల్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో లూలూ గ్రూప్ రాష్ట్రంలో కార్యకలాపాలు ప్రారంభించింది. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో లూలూ సంస్థ పెట్టుబడులతో టూరిజం పెరుగుతుందని భావిస్తున్నామన్నారు. తెలంగాణలో పండే పత్తి దేశంలోనే అత్యున్నతమైనదని చెప్పారు.

చేపల ఉత్పత్తిలోనూ తెలంగాణ అగ్రస్థానంలో ఉందని మంత్రి కేటీఆర్ అన్నారు. దేశంలో అతిపెద్ద ఆక్వా హబ్ సిద్ధమవుతున్నదని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతున్నదని వెల్లడించారు. రూ.300 కోట్లతో మెగా డెయిరీ ప్లాంట్ ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఐదేండ్లలో 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. 10 వేల ఎకరాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. తెలంగాణ ఆచరిస్తున్నది.. దేశం అనుసరిస్తున్నదని వెల్లడించారు.

తెలంగాణలో రూ.3500 కోట్ల పెట్టుబడులు పెడుతున్నట్లు లూలూ గ్రూప్ చైర్మన్ యూసుఫ్ అలీ చెప్పారు. ఫుడ్‌ప్రాసెసింగ్ అండ్ ఎక్స్‌పోర్ట్ కేంద్రాన్ని ఏర్పాటుచేయబోతున్నామని వెల్లడించారు. రూ.3 వేలకోట్ల పెట్టుబడితో హైదరాబాద్‌లో షాపింగ్‌మాల్ ఏర్పాటుచేస్తామన్నారు. ఇప్పటికే లూలూ మాల్‌కు సంబంధించి 80 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. ఆగస్టు లేదా సెప్టెంబర్‌లో షాపింగ్ ప్రారంభిస్తామని చెప్పారు.

తెలంగాణలో మూడు డిగ్రీ కాలేజీలకు కొత్తగా అటానమస్ హోదా

హైదరాబాద్, జూన్ 26:। తెలంగాణలోని కొత్తగా మరో మూడు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు అటానమస్ హోదా దక్కింది. ఆయా కాలేజీలు న్యాక్-ఏ గ్రేడ్‌ను దక్కించుకోవడంతో యూజీసీ అటానమస్ హోదాను కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నది. కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, నల్గొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ, నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు అటానమస్ హోదా దక్కింది. గతేడాది రాష్ట్రంలోని 11 డిగ్రీ కాలేజీలకు అటానమస్ హోదాను పొందాయి. కొత్తగా మూడు కాలేజీలతో అటానమస్ హోదా దక్కించుకున్న కాలేజీల సంఖ్య మొత్తం 14 చేరింది.

అటానమస్ హోదా విషయంలో యూజీసీ కొంతకాలం కిందట పలు మార్పులు చేసింది. వర్సిటీలతో సంబంధం లేకుండా నేరుగా యూజీసీకి దరఖాస్తు చేసేలా పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. కాలేజీని ఏర్పాటు చేసి పది సంవత్సరాలైలైన ఉండి, న్యాక్-ఏ గ్రేడ్ పొందితే ఆయా కాలేజీకి అటానమస్ హోదాను కల్పించనున్నది. తొలుత పదేండ్ల పాటు అటానమస్ హోదా ఇవ్వనుండగా.. 15 ఏండ్ల పాటు అటానమస్ హోదా కలిగి ఉంటే శాశ్వత అటానమస్ హోదాను ఇవ్వనున్నారు.

న్యాక్-ఏ గ్రేడ్ లేని కాలేజీల్లో కనీసం మూడు బ్రాంచీలకు ఎన్‌బీఏ అక్రిడిటేషన్ ఉన్నా హోదా ఇస్తారు. రాష్ట్రంలోని అటానమస్ హోదా కలిగిన కోఠి మహిళా డిగ్రీ కాలేజీ రెండేండ్ల క్రితం వర్సిటీగా అప్‌గ్రేడ్ చేసిన విషయం తెలిసిందే. ఈ కాలేజీల్లోని డిగ్రీ సీట్లను దోస్త్ ద్వారా, పీజీ సీట్లను సీపీగెట్ ద్వారా భర్తీ చేస్తుండగా.. ఆయా సీట్ల భర్తీకి నిర్వహించే కౌన్సెలింగ్ సమయంలో సంబంధిత కాలేజీలు పొందిన న్యాక్ గ్రేడ్ వివరాలను అదనంగా చేరుస్తారు.



ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా లింబాద్రి నియామకం

హైదరాబాద్, జూన్ 26: తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా ప్రొఫెసర్ ఆర్ లింబ్రాది నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి వాకాటి కరుణ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మూడేళ్ల పాటు లింబాద్రి ఈ పదవిలో కొనసాగనున్నారు? అదే విధంగా ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్‌గా ఎన్‌కే మహమూద్‌ను నియామకమయ్యారు. ఆయన ఉస్మానియా యూనివర్సిటీ బోటనీ ప్రొఫెసర్‌గా పని చేసి ఉద్యోగ విరమణ చేశారు. మూడేళ్ల పాటు పదవిలో కొనసాగనున్నారు

బీఆర్ఎస్ సీనియర్ నేత పీఎల్ శ్రీనివాస్‌ను అభినందించిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ పథకాలపై కరదీపికలను ముద్రించి క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నేత పీఎల్ శ్రీనివాస్‌ను మంత్రి కేటీఆర్ అభినందించారు. సోమవారం బేగంపేటలోని ఐటీసీ కాకతీయలో జరిగిన కార్యక్రమంలో పీఎల్ శ్రీనివాస్ మంత్రి కేటీఆర్‌ను కలిసి ప్రభుత్వ పథకాలపై తాను చేస్తున్న ప్రచార కార్యక్రమాల గురించి వివరించారు. దాంతో మంత్రి కేటీఆర్ అభినందించారు.

అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నేత పీఎల్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో వచ్చే ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సాధిస్తుందన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సృజనాత్మక పథకాలను ఇతర రాష్ట్రాలు, దేశం అనుసరిస్తుండటం మనందరికీ గర్వకారణమని, వాటిని సామాన్య ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తాము చేస్తున్న కృషిని మంత్రి ప్రశంసించడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

దేశంలో ఐటీ రంగంలో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందని పీఎల్ శ్రీనివాస్ తెలిపారు. వరి సాగులోనూ తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని చెప్పారు. బీసీల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి విజయవంతంగా అమలుచేస్తున్నారని అన్నారు.

రైతు బంధు పండుగ మొదలైంది : మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్, జూన్ 26: రాష్ట్రంలో మళ్లీ రైతు బంధు పండుగ మొదలైనట్లు మంత్రి హరీశ్ రావు చెప్పారు. ఈ మేరకు ఇవాళ ఆయన తన ట్విట్టర్‌లో స్పందించారు. రైతు బంధు స్కీమ్ కింద తెలంగాణ రైతులకు పెట్టుబడిగా ఇస్తున్న మద్దతు లక్షలాది మంది రైతులకు నేటి నుంచి ప్రారంభం అవుతున్నట్లు ఆయన తెలిపారు. పదకొండవ విడుత రైతు బంధు ప్రారంభమైన సందర్భంగా ఆయన ట్వీట్ చేశారు. రైతుల అభివృద్ధి, శ్రేయస్సే సీఎం కేసీఆర్ లక్ష్యమని, ఇవాళ తొలి రోజు సందర్భంగా 645.52 కోట్ల నిధులను రైతుల ఖాతాల్లోకి క్రెడిట్ చేస్తున్నట్లు మంత్రి హరీశ్ వెల్లడించారు. జూన్ 26వ తేదీ రోజున సుమారు 22,55,081 మంది రైతులకు రైతు బంధు అందినట్లు ఆయన చెప్పారు.

ధరణి పోర్టల్ విషయంలో బీజేపీ వైఖరిని మంత్రి హరీశ్ రావు ఖండించారు. ఆ పార్టీది పూటకో మాట, నోటికో మాట అన్న ఉందన్నారు. ఇవాళ ట్విట్టర్‌లో మంత్రి హరీశ్ స్పందిస్తూ.. గల్లీ బీజేపీ నాయకులు ఒకటి చెప్తే, ఢిల్లీ నాయకులు ఇంకొకటి చెప్తున్నారని విమర్శించారు. ధరణిని రద్దు చేయబోమని మొన్న రాష్ట్ర నాయకులు అంటే, రద్దు చేస్తామని నిన్న నడ్డా అన్నట్లు మంత్రి హరీశ్ పేర్కొన్నారు. బీజేపీ రెండు నాలుకల ధోరణికి ఇది మరొక నిదర్శనమన్నారు. బీజేపీ పార్టీలో నేతల మధ్య సుతి కలవదు, ఒకరి మాట మరొకరు వినరు అని హరీశ్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నేతలు ధరణి గురించి ఏమాత్రం అవగాహన లేకుండా, గుడ్డిగా విమర్శించడమే పనిగా పెట్టుకున్నట్లు మంత్రి తెలిపారు.

ఆ రాష్ట్రాల్లో క్లౌడ్ బరస్ట్‌కు చాన్స్ ఉందన్న వాతావరణశాఖ..! అప్రత్తమైన హోంమంత్రిత్వశాఖ..!

న్యూఢిల్లీ, జూన్ 26:। దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. దీంతో పలు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే మూడు రోజుల్లో పర్వత ప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్ జరిగే అవకాశాలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో పర్వత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పర్వత ప్రాంతాలకు దూరంగా ఉండాలని.. శుక్రవారం వరకు మైదాన ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు కొనసాగుతాయని వాతావరణశాఖ డైరెక్టర్ జనరల్ ధనంజయ్ మహాపాత్ర తెలిపారు.

ఒడిశా, రాజస్థాన్, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో రాబోయే కొద్ది రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. ముఖ్యంగా హిమాలయ ప్రాంతంలో రానున్న మూడు రోజుల పాటు ఇలాంటి వాతావరణ పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని చెప్పారు. ప్రస్తుతం జారీ చేసిన హెచ్చరికలు మూడు రోజుల పాటు కొనసాగుతాయని, ఆ తర్వాత రుతుపవనాల పరిస్థితులను బట్టి వాతావరణశాఖ తర్వాత అలెర్ట్‌ను జారీ చేస్తుందన్నారు.

జులైలో కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవచ్చని వాతావరణశాఖ అంచనా వేసింది. ప్రస్తుతం పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తర భారతదేశం నుంచి ఈశాన్య రాష్ట్రాలతో పాటు పలు రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ దృష్టి సారించింది. అసోంలో వరదలపై సీఎం హిమంత బిశ్వశర్మతో అమిత్‌షాతో మాట్లాడి పరిస్థితిపై చర్చించారు.

అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. మహారాష్ట్రలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండగా.. తక్షణ సహాయం అందించేందుకు హోంమంత్రిత్వ శాఖ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. అసోం, మహారాష్ట్ర తరహాలో ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్‌లో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ బృందం ఎప్పటికప్పుడు పరిస్థితిపై ఆరా తీస్తున్నది. ఎన్‌డీఆర్ఎఫ్, ఇతర ఏజెన్సీలను రాష్ట్రాల్లో మోహరించనున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి.

దివ్యాంగురాలు హెలెన్ కెల్లర్ జీవితం ఆదర్శప్రాయం

(దివ్యాంగురాలు హెలెన్ కెల్లర్ జన్మదినం 27 జూన్ సందర్భంగా)

అమెరికాకు చెందిన హెలెన్ కెల్లర్ ప్రఖ్యాత రచయిత, అంగవైకల్య హక్కుల పరిరక్షకురాలు, న్యాయవాది, రాజకీయ కార్యకర్త, పౌర హక్కుల పరిరక్షకురాలు, శ్రామికవర్గ పక్షపాతి, ఉపన్యాసకురాలుగా తనదైన బహుముఖీయ ప్రజ్ఞాశాలి. చిరుప్రాయంలోనే బ్రెయిన్ ఫివర్ కారణంగా కంటి చూపును కోల్పోయి, చెవిటితనం ఉన్నప్పటికీ ఆత్మవిశ్వాసంతో తన జీవితాన్ని అందరికీ ఆదర్శప్రాయంగా కొనసాగించారు. లక్ష్య సాధనకు అంగవైకల్యం అడ్డుకాదని, తను చీకట్లో నిలిచి ప్రపంచానికి దీపస్తంభంగా మార్గనిర్దేశనం చేసిన హెలెన్ కెల్లర్ ప్రతిభ అద్వితీయం, అనన్యసామాన్యం, అనుసరణీయం.

బహుముఖ ప్రజ్ఞాశాలి:

27 జూన్ 1880న అమెరికా అలబామాలో కేట్ ఆడమ్స్, కల్నల్ ఆర్థర్ కెల్లర్ దంపతులకు జన్మించిన హెలెన్ కెల్లర్ రెండవ ఏటనే కంటి చూపును, వినికిడిని కోల్పోయారు. తన 7వ ఏట గురువు అన్నే సుల్లివన్ సహాయంతో చదవడం, వ్రాయడం నేర్చుకోవడం ప్రారంభించారు. వినికిడి సమస్యల పట్ల కృషి చేస్తున్న గ్రాహం బెల్, టెలిఫోన్ అవిష్కర్తను కలిసి సూచనలు, సలహాలు పొందారు. 1894లో 'రైట్-హుమాసన్', 'హోరేస్ మన్' బధిరుల పాఠశాలలో విద్యాభ్యాసం ప్రారంభించారు. 1896లో 'కేంబ్రిడ్జ్ స్కూల్ ఫర్ లేడీస్'లో చేరి విద్యార్జన కొనసాగించారు. 1904లో తన 24వ ఏట హార్వర్డ్ విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ పొందిన ప్రథమ చెవిటి, కంటి చూపు లేని మహిళగా రికార్డు సాధించారు. తన గురువు అన్నా సుల్లివన్‌ను 1905లో వివాహమాడిన హెలెన్ 1924 - 68 కాలంలో 'అమెరికన్ ఫౌండేషన్ ఫర్ ది బ్లైండ్' వేదికగా అమెరికాతో పాటు 35 దేశాలు పర్యటించి అంధుల సమస్యల పట్ల బహుళ ప్రచారాలు నిర్వహించారు. ప్రముఖ అమెరికన్ రచయిత్రిగా 14 పుస్తకాలు, వందల కొద్ది ఉపన్యాసాలు, 500లకు పైగా వ్యాసాలు రచించిన హెలెన్ కెల్లర్ జంతుజాలం నుంచి మహాత్మాగాంధీ వరకు అనేక అంశాలను లోతుగా స్పృశించారు. దివ్యాంగుల పక్షపాతిగా కెల్లర్ జీవితాంతం అవిశ్రాంతంగా శ్రమిస్తూనే కార్మిక హక్కులు, మహిళా వికాసం, ప్రపంచ శాంతి విషయాల్లో ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేశారు.

ప్రముఖ సాహితీవేత్త:

'అమెరికన్ సివిల్ లిబర్టీస్'లో సభ్యత్వం తీసుకొని అవిశ్రాంతంగా శ్రమించారు. 1909లో అమెరికా సోషలిస్ట్ పార్టీలో చేరారు. 1903లో తన 22వ ఏటనే ఆత్మకథ 'ది స్టోరీ ఆఫ్ మై లైఫ్' అను పేరుతో రచించి ప్రపంచ దృష్టిని ఆకర్షించగలిగారు. దీనితో పాటుగా 'ఆప్టిమిజమ్', 'ది వరల్డ్ ఐ లివ్ ఇన్', 'మై రిలిజియన్', 'హెలెన్ కెల్లర్స్ జర్నల్', 'ది ఓపెన్ డోర్' లాంటి పలు పుస్తకాలు రచించారు. 27 జూన్ రోజున అమెరికా 'హెలెన్ కెల్లర్ డే'గా పాటించుట జరుగుతున్నది. 1971లో 'అలబామా ఉమెన్ హాల్ ఆఫ్ ఫేమ్'గా ఖ్యాతిని గడించారు. 1964లో నాటి అమెరికా అధ్యక్షుడు లిండన్ బి జాన్సన్ చేతుల మీదుగా 'ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడమ్' అత్యుత్తమ పౌర పురస్కారం పొందారు. కెల్లర్ 87వ ఏట 01 జూన్ 1968న తుది శ్వాస విడిచారు.

అరుదైన క్రియాశీలత:

అతి చిరుప్రాయంలోనే వినికిడి, కంటి చూపు కోల్పోయిన హెలెన్ కెల్లర్ నిరాశ చెందకుండా ప్రజలతో కమ్యునికేట్ చేసుకోగలగడం, చేతి వేళ్ళతో సైగల భాష నేర్చుకోవడం, ఇతరుల పెదవుల కదలికలను (టచ్-లిప్ రీడింగ్) చేతులతో స్పృశిస్తూ అర్థం చేసుకోగలగడం, టైప్ చేయగలగడం, ఫింగర్-స్పెల్లింగ్, బ్రెయిలీ లిపి లోతులు తెలుసుకోగలగడం లాంటి విలక్షణతలతో బంధిరులకు, అంధులకు ఆత్మవిశ్వాసం నింపగలిగారు. చెవిటితనం, అంధత్వంతో బాధ పడే దివ్యాంగల చికిత్స నిమిత్తం వి 2 మిలియన్ల నిధులను 'అమెరికన్ ఫౌండేషన్ ఫర్ ది బ్లైండ్' సంస్థకు హెలెన్ కెల్లర్ సేకరించగలిగారు. జీవిత చరిత్రను 'ది మిరకిల్ వర్కర్' పేరున చలన చిత్రంగా తీయగా, దానికి 'పులిట్జర్ ప్రైజ్'తో పాటు రెండు అకాడమీ అవార్డులు కూడా రావడం జరిగింది.

అంతర్జాతీయ లయన్స్ సంస్థకు ప్రేరణాత్మక పిలుపు:

30 జూన్ 1925న అంతర్జాతీయ లయన్స్ సంస్థ సమావేశంలో మాట్లాడుతూ అంధత్వంతో చీకట్లో మగ్గుతున్న అభాగ్యుల పాలిట చూపును ప్రసాదించే సేవకులుగా అంధత్వ నివారణకు (నైట్స్ ఆఫ్ బ్లైండ్) కృషి చేయాలని లయన్స్ స్వచ్ఛంధ సేవాకార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ పిలుపును సేవా మంత్రంగా భావించిన లయన్స్ అంతర్జాతీయ సంస్థ తమ కార్యాచరణలో అంధత్వ నివారణకు పెద్ద పీట వేస్తూ 'సైట్ ఫస్ట్' పేరుతో నేటికి అంధత్వ నివారణకు అవిరళ కృషి చేయడం జరుగుతున్నది.

అరుదైన గౌరవం:

కెల్లర్ ప్రతిభను గుర్తించిన అమెరికన్ అధ్యక్షులు 'గ్రోవర్ క్లీవ్లాండ్' నుంచి 'లిన్డన్ జాన్సన్' వరకు అందరూ తమ నివాసం 'వైట్ హౌజ్'కు ప్రత్యేకంగా ఆహ్వానించడం విశేషం. అమెరికన్ ప్రథమ 'గుడ్‌విల్ అంబాసిడర్ టు జపాన్'గా నియమింపబడిన హెలెన్ కెల్లర్ జీవితం దివ్యాంగులకే కాకుండా సాధారణ ప్రపంచ మానవాళికి కూడా ఆదర్శంగా నిలుస్తుందనడంలో సందేహం లేదు. 'సూర్యకిరణాలను చూసే వారికి తమ నీడ కనిపించదు' అనే నినాదంతో తన జీవిత లక్ష్యాలను ఛేదించుటలో వైకల్యం అడ్డురాలేదని రుజువు చేసిన హెలెన్ కెల్లర్ ప్రతిభ అసామాన్యం, తన మానవీయ కోణం అనుసరణీయం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

బీహార్‌లోని జాతీయ రహదారి 327ఇ సెక్షన్‌లో గల్గాలియా - బహదూర్‌గంజ్ పై నిర్మాణంలో ఉన్న వంతెనలో చోటుచేసుకున్న ఉపద్రవం

న్యూఢిల్లీ, జూన్ 26: గల్గాలియా- బహదూర్‌గంజ్ మధ్య మొత్తం 49 కిమీల పొడవైన 4 లేనింగ్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎం/ఎస్ జిఆర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ హైవే లిమిటెడ్‌కు ఇవ్వడం జరిగింది. ప్రాజెక్టును 10.01.2022న నియమితం చేయగా, ప్రస్తుత భౌతిక పురోగతి 70%గా ఉంది.

సిహెచ్ 24+461 ప్రధాన వంతెనపై వలక పి3 కింద 23.06.2023 మధ్యాహ్నానికి పునాదిలో 1లీ20 మీ + 5లీ36 మీ + 1లీ20 మీ (మొత్తం 222 మీ) ఆర్‌సిసి వృత్తాకార స్తంబాల వరుసపై1500 ఎంఎం వ్యాసం కలిగిన గోళాకార బేరింగ్‌లై విరామ బిందువుపై పిఎస్‌సి బారుదూలపు ఉ పనిర్మాణంలో అనుకోని దాదాపు 600 ఎంఎంల అనుకోని ఉపద్రవం జరిగింది. ఉప నిర్మాణాన్ని మే 2023లో చేశారు, బ్రిడ్జి ఇంకా ఉ పయోగంలోకి రాలేదు. నిర్మాణ కార్మికులలో ఎవరికీ గాయాలు కాలేదు, మరణాలు చోటు చేసుకోలేదు.

వంతెనను నిర్మాణం చేస్తున్న నేపాల్ నుంచి ప్రవహించే మాచీ నది నుంచి జలాలు మట్టం హఠాత్తుగా పెరిగాయని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. నిర్మాణ కార్యకలాపాల సమయంలో మొత్తం నదిని పి2-పి3-పి4 వంతెనకట్టుల ద్వారా మొత్తం నదిని మళ్ళించడం అన్నది నీటి ప్రవాహాన్ని సంకోచింపచేసి, ఇసుకతో కూడిన నదీ తలంలో అధికంగా మట్టి తోసివేయడానికి దారి తీసిందని ప్రాథమిక దర్యాప్తులలో వెల్లడైంది. ఇదే పి3 పైల్ పునాది వద్ద సెటిల్‌మెంట్ (స్థిరీకరణకు) ఏర్పడటానికి దోహదం చేసి ఉండవచ్చు.

ఎన్‌హెచ్‌ఎఐ అధికారుల బృందం, కన్సెషనర్లు, స్వతంత్ర ఇంజినీర్లు ఆ స్థలానికి చేరుకొని, పి3 పైల్ పునాది వద్ద మరింత సెటిల్‌మెంట్‌ను నివారించేందుకు అవసరమైన ప్రాథమిక దిద్దుబాటు చర్యలు తీసుకుంటున్నారు.

ఇదే సమయంలో, కొనసాగుతున్న దర్యాప్తుపై ఎటువంటి ప్రభావాన్ని అయినా నివారించేందుకు తక్షణమే ఇండిపెండెంట్ ఇంజినీర్‌కు చెందిన బృంద నాయకుడు డ బ్రిడ్జి ఇంజినీరును, ఎం/ఎస్ చైతన్య ప్రాజెక్టు కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్‌ను, సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ డ కన్సెషనర్ డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్ (నిర్మాణ), ఎం/ఎస్ జిఆర్ గల్గాలియా బహదూర్గంజ్ హైవే ప్రైవేట్ లిమిటెడ్‌లను తాత్కాలికంగా తొలగించడం జరిగింది.

అంతేకాకుండా, 1) శ్రీ ఎ.కె. శ్రీవాస్తవ, ఎడిజి (రిటైర్డ్), ఎంఒఆర్‌టిహెచ్, 2) శ్రీ ఎస్.కె. శర్మ, పిఆర్. టెక్ అధికారి -బ్రిడ్జెస్ (రిటైర్డ్), సిఆర్‌ఆర్‌ఐ డ 3) శ్రీ వెంకట్రామ్ పి.జి., ఎం/ఎస్ ఎల్‌డటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజినీరింగ్ లిమిటెడ్‌ల వంటి నిపుణులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు. వివరణాత్మక దర్యాప్తు, సిహెచ్ 24+461 వద్ద ప్రధాన బ్రిడ్జి పి3 సమీపంలో పైల్ పునాదిలో ఏర్పడిన సెటిల్‌మెంట్‌కి కారణాన్ని నిర్ధారించేందుకు, చేపట్టవలసిన తదుపరి నివారణ చర్యల కోసం ఈ కమిటీ ఘటనా స్థలాన్ని నేడు సందర్శించనుంది.

బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు 3,045 కోట్ల ఆర్థిక సహాయం అందించనున్న ఆర్ఈసీ లిమిటెడ్

న్యూఢిల్లీ, జూన్ 26:మహా రత్న హోదాలో, కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పని చేసే ఆర్ఈసీ లిమిటెడ్, బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు (బీఎంఆర్‌సీఎల్) రూ.3,045 కోట్లు ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించింది. బెంగళూరు మెట్రో ప్రాజెక్టు రెండో దశ కింద మెట్రో లైన్ల ఏర్పాటు, అభివృద్ధి కోసం ఈ రుణం ఇస్తుంది. 24 జూన్ 2023న బెంగళూరులో జరిగిన ఆర్ఈసీ డైరెక్టర్ల బోర్డు సమావేశంలో బీఎంఆర్‌సీఎల్ ప్రతిపాదనను ఆమోదించి, అదనపు ఆర్థిక సాయం కోసం నిర్ణయం తీసుకున్నారు.

నమ్మ మెట్రో తొలి దశలో ప్రస్తుతం ఉన్న రెండు కారిడార్‌ల పొడిగింపు కోసం రెండో దశ ప్రాజెక్టు చేపట్టారు. అవి తూర్పు-పశ్చిమ కారిడార్, ఉత్తర-దక్షిణ కారిడార్. దీంతోపాటు 2 కొత్త లైన్లు నిర్మిస్తారు. అవి ఆర్.వి. రోడ్ నుంచి బొమ్మసంద్రకు ఒకటి, కలేన అగ్రహార నుంచి నాగవరానికి మరో రెండో లైన్ నిర్మిస్తారు. ఈ లైన్లు నగరంలో అధిక వాహన రద్దీ ఉండే కొన్ని ప్రాంతాల నుంచి వెళతాయి.ప్రాజెక్టు రెండో దశతో ప్రాంతాల అనుసంధానం పెరుగుతుంది, అధిక జనసాంద్రత కలిగిన బెంగళూరు నగరంలో వాహన రద్దీని తగ్గిస్తుంది. రెండో దశ ప్రాజెక్టు (72.09 కి.మీ.) పూర్తయితే, నమ్మ మెట్రో మొత్తం నెట్‌వర్క్ 101 స్టేషన్‌లతో 114.39 కి.మీ. పొడవుతో ఉంటుంది.ఆర్ఈసీ లిమిటెడ్ అనేది భారతదేశంలో విద్యుత్ రంగ రుణాలు, అభివృద్ధిపై దృష్టి పెట్టిన బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ. మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిధులు సమకూర్చడంలో ఆర్ఈసీ లక్ష్యానికి అనుగుణంగా బీఎంఆర్‌సీఎల్‌కు రుణ మంజూరు జరిగింది. 1969లో స్థాపించిన ఆర్ఈసీ లిమిటెడ్, యాభై సంవత్సరాల ప్రయాణం పూర్తి చేసింది. విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, పంపిణీ, పునరుత్పాదక ఇంధనం సహా సంపూర్ణ విద్యుత్ రంగ విలువ గొలుసుకు ఆర్థిక సహాయాన్ని ఈ సంస్థ అందిస్తోంది. ఆర్ఈసీ నిధులు భారతదేశంలోని ప్రతి నాలుగు బల్బుల్లో ఒక దానిని వెలిగిస్తున్నాయి.

ఎమ్మెల్యేలకే కాదు ..మంత్రులక్కూడ టికట్ కట్ ?

హైదరాబాద్ జూన్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఏ పార్టీ అయినా సిటింగ్ ఎమ్మెల్యేలకు టికెట్ నిరాకరించడం మోస్తరు సంచలనం అవుతుంది. అధికారంలో ఉన్న పార్టీ మంత్రులకు టికెట్ ఇవ్వకపోడం అంటే మరింత సంచలనమే. పదవి కోసం ఎమ్మెల్యేల నుంచి తీవ్ర ఒత్తిడి ఉన్నా.. అందులోంచి ఒకరిని మంత్రి వర్గంలోకి తీసుకున్నారు అంటేనే.. అనేక సమీకరణాలు విశ్వసనీయత సమర్థత అంచనా వేసి తీసుకుంటారు. అలాంటిది వారికే ఎన్నికల్లో టికెట్ నిరాకరించడం అంటే చర్చనీయాంశమే. కాగా తెలంగాణ ఎన్నికల్లో 12 మంది ఎమ్మెల్యేలకు ఈసారి టి "కట్" అని ప్రచారం జరుగుతోంది. అయితే మరో ఐదుగురు మంత్రులకూ కేసీఆర్ టికెట్ నిరాకరించనున్నారని తెలుస్తోంది.అందులోనూ ఇద్దరు సన్నిహితులు..కేసీఆర్ టికెట్ ఇవ్వబోరనే మంత్రుల జాబితాలో తొలి పేరు కార్మిక శాఖ చూస్తున్న చామకూర మల్లారెడ్డి. మిగతావారు వరుసగా నిరంజన్ రెడ్డి జగదీశ్ రెడ్డి గంగుల కమలాకర్ కొప్పుల ఈశ్వర్. వీరిలో మల్లారెడ్డి విద్యా సంస్థలపై గతంలో ఎన్నో ఆరోపణలు వచ్చాయి. ఇటీవల ఈడీ దాడుల్లో రూ.4 కోట్లకు పైగా దొరికాయి. మల్లారెడ్డి వ్యక్తిగతంగానూ తన వ్యాఖ్యల ద్వారా చర్చనీయాంశం అయ్యారు. నిరంజన్ రెడ్డి పేరు ఫాంహౌస్ వ్యవహారంలో బయటకు వచ్చింది. జగదీశ్ రెడ్డి ఎటువంటి వివాదాల్లోనూ లేరు. గంగుల కొప్పుల ఇద్దరూ కరీంనగర్ జిల్లాకు చెందినవారు.

రాజకీయ కారణాలేనా?

ఐదుగురు మంత్రుల్లో మల్లారెడ్డి మినహా నలుగురికి రాజకీయ కారణాలతోనే కేసీఆర్ టికెట్ నిరాకరిస్తున్నట్లుగా కథనాలు వస్తున్నాయి. బీఆర్ఎస్ కు ఆయువుపట్టయిన ఉమ్మడి కరీంనగర్ లో బిజేపీ ఎదుగుదలను ఈటల రాజేందర్ ను ఎదుర్కొనలేకపోయారనేది గంగుల కొప్పుల మీద ఉన్న ప్రధాన ఆరోపణ. దీనిని వైఫల్యంగా చూస్తున్న పార్టీ అధిష్ఠానం టికెట్ ఇవ్వబోవడం లేదంటున్నారు.ఇక పీసీసీ చీఫ్ రేవంత రెడ్డి సొంత జిల్లా అయిన ఉమ్మడి మహబూబ్ నగర్ లో కాంగ్రెస్ పుంజుకోవడం నిరంజన్ రెడ్డికి చేటు చేసింది. ఇదే అంశం ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రి జగదీశ్ రెడ్డికీ వర్తించనుంది. అయితే వీరిద్దరూ సీఎం కేసీఆర్ కు ఆప్తులు. తెలంగాణ ఉద్యమంలో మొదటి నుంచీ ఉన్నవారు. కొప్పుల ఈశ్వర్ సైతం అంతే. ఒకవేళ ఊహాగానాలే నిజమై వీరికి టికెట్ నిరాకరిస్తే మాత్రం అది పెద్ద సంచలనమే.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ కి ఈజిప్టు అత్యున్నత పురస్కారం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కేంద్ర హోం , సహకార మంత్రి శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, జూన్ 26:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ కి ఈజిప్టు అత్యున్నత పురస్కారం లభించడం పట్ల కేంద్ర హోం , సహకార మంత్రి శ్రీ అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు.

ప్రధానమంత్రికి అభినందనలు తెలుపుతూ శ్రీ అమిత్ షా ట్వీట్ చేశారు. " ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గొప్ప రాజనీతిజ్ఞుడిగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఆయనకు ఇప్పుడు మరొక గౌరవంతో దక్కింది. ఈజిప్టు తన అత్యున్నత రాష్ట్ర గౌరవం 'ది ఆర్డర్ ఆఫ్ నైల్ అవార్డు' ను ప్రధానమంత్రికి ప్రదానం చేసింది. ఇతర దేశాల నుంచి అత్యధిక సంఖ్యలో అవార్డులు అందుకున్న ఏకైక భారత ప్రధాని శ్రీ మోడీ" అని శ్రీ షా తన ట్వీట్ లో పేర్కొన్నారు.

సంగారెడ్డి జిల్లాలో దారిపొడుగునా సిఎం కెసిఆర్ కు ఘన స్వాగతం

సంగారెడ్డి, జూన్ 26 (నేటి నిజం ప్రతినిధి): ప్రగతి భవన్ నుంచి మహారాష్ట్రలోని సోలాపూర్ పర్యటనకు రోడ్డు మార్గంలో 600 వాహనాలతో బయలుదేరిన సీఎం కేసీఆర్ కు సంగారెడ్డి జిల్లాలో బి. ఆర్. ఎస్. నాయకులు రోడ్డు మార్గం వెంబడి అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఇష్నాపుర్ వద్ద నీలం మధు కార్యకర్తలతో కలిసి స్వాగతం పలికారు.

కౌలంపేట్ వద్ద ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం భారీగా జన సమీకరణతో స్వాగతం పలికారు.

కంది వద్ద రాష్ట్ర హండ్లూమ్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ చింత ప్రభాకర్ ఘన స్వాగతం పలికారు.

ఎంక్యూ-9బి డ్రోన్‌ల కొనుగోలు: ఊహాజనిత వార్తలను నమ్మొద్దు

న్యూఢిల్లీ, జూన్ 26:దేశ రక్షణ పరికరాల కొనుగోలు మండలి (డీఏసీ), ఈ నెల 15న, రిమోట్ పద్ధతిలో నిర్వహించే ఎయిర్‌క్రాఫ్ట్ వ్యవస్థల (ఆర్‌పీఏఎస్) కొనుగోలుకు (ఏవోఎన్) ఆమోదం తెలిపింది. 31 ఎంక్యూ-9బి (16 ఆకాశ రక్షణ, 15 సముద్ర రక్షణ) హై ఆల్టిట్యూడ్ లాంగ్ ఎండ్యూరెన్స్ (హేల్) ఆర్‌పీఏఎస్‌ల కోసం వచ్చిన ప్రతిపాదనను ఆమోదించింది. విదేశీ రక్షణ పరికరాల అమ్మకాలు (ఎఫ్ఎంఎస్) మార్గం ద్వారా సైనిక అవసరాల కోసం అమెరికా నుంచి ఈ కొనుగోళు చేస్తారు. అనుబంధ పరికరాలతో పాటు సేకరించాల్సిన యూఏవీల సంఖ్య కూడా ఏవోఎన్‌లో ఉంది.

అమెరికా ప్రభుత్వం అంచనా వేసిన 3,072 మిలియన్ డాలర్ల వ్యయానికి అనుగుణంగా ఏవోఎన్ ఉంది. అమెరికా ప్రభుత్వం నుంచి విధానపరమైన ఆమోదం లభించిన తర్వాత తుది ధర నిర్ణయిస్తారు. రక్షణ మంత్రిత్వ శాఖ (ఎంవోడీ), ఇతర దేశాలకు జనరల్ అటామిక్స్‌ను (జీఏ) అందించే అత్యుత్తమ ధరతో కొనుగోలు వ్యయాన్ని పోల్చి చూస్తుంది. ఈ కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగుతోంది, ముందుగా నిర్దేశించిన విధానం ప్రకారం పూర్తవుతుంది.

ఎఫ్ఎంఎన్ విధానంలో, అమెరికా ప్రభుత్వానికి అభ్యర్థన లేఖ (ఎల్ఓఆర్) పంపుతారు. అందులో, సైనిక అవసరాలు, పరికరాల వివరాలు, సేకరణ నిబంధనలు ఉంటాయి. ఎల్ఓఆర్ ఆధారంగా, అమెరికా ప్రభుత్వం డ భారత రక్షణ శాఖ ఆఫర్ డ అంగీకార లేఖను (ఎల్ఓఏ) ఖరారు చేస్తాయి. అమెరికా ప్రభుత్వం అందించే ధర, నిబంధనలకు అనుగుణంగా పరికరాల వ్యయం, సేకరణ నిబంధనలను చర్చల ద్వారా ఖరారు చేస్తారు.

పరికరాల ధర, కొనుగోలు నిబంధనల గురించి సామాజిక మాధ్యమల్లో కొన్ని ఊహాజనిత వార్తలు వచ్చాయి. ఇవి అనాలోచితమైనవి, వేరే ఉద్దేశాలతో, సేకరణ ప్రక్రియను నిర్వీర్యం చేసే లక్ష్యంతో ఉన్నాయి. కొనుగోలు ధర, ఇతర నిబంధనలు, షరతులు ఇంకా ఖరారు కాలేదు. చర్చల ద్వారా ఖరారు అవుతాయి. ఈ విషయంలో, సాయుధ బలగాల నైతికతపై, కొనుగోలు ప్రక్రియపై ప్రతికూల ప్రభావం చూపే తప్పుడు వార్తలు/తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి.

జూన్ 26-28, 2023 వరకు రిషికేశ్‌లో మూడో మౌలిక సదుపాయాల వర్కింగ్ గ్రూప్ సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 26:భారత అధ్యక్షతన జరగనున్న జీ20 సమావేశాలకు సంబంధించిన మూడో జీ20 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూప్ (ఐడబ్ల్యుజీ) సమావేశం జూన్ 26 నుండి 28, 2023 వరకు ఉత్తరాఖండ్‌లోని రిషికేశ్‌లో జరగనుంది. జీ20 సభ్య దేశాలు, ఆహ్వానిత దేశాలు, అంతర్జాతీయ సంస్థల నుండి మొత్తం 63 మంది ప్రతినిధులు భారత అధ్యక్షతన జరగనున్న జీ20 -2023లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎజెండాపై చర్చలను కొనసాగించడానికి ఈ మూడో జీ20 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూప్ (ఐడబ్ల్యుజీ) సమావేశంలో పాల్గొననున్నారు. మార్చి 2023లో విశాఖపట్టణంలో జరిగిన రెండవ ఐడబ్ల్యుజీ సమావేశం అంశాలను చర్చలను అనుసరిస్తూ ఈ సమావేశంలో ఆయా దేశాల ప్రతినిధులు పాల్గొననున్నారు. జీ20 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూప్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్‌వెస్ట్‌మెంట్స్‌లోని వివిధ అంశాలపై చర్చిస్తుంది. ఇందులో మౌలిక సదుపాయాలను అసెట్ క్లాస్‌గా అభివృద్ధి చేయడం, నాణ్యమైన మౌలిక సదుపాయాల పెట్టుబడిని ప్రోత్సహించడం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెట్టుబడి కోసం ఆర్థిక వనరులను సమీకరించడం, ఇందుకుగాను వినూత్న సాధనాలను గుర్తించడం వంటివి ఉన్నాయి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూప్ యొక్క ఫలితాలు జీ20 ఆర్థిక ట్రాక్ ప్రాధాన్యతలను తెలియజేస్తాయి. అవస్థాపన అభివృద్ధిని ప్రోత్సహిస్తాయి. మూడో ఐడబ్ల్యుజీ సమావేశంలో 2023 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎజెండాలోని వివిధ వర్క్‌స్ట్రీమ్‌ల పట్ల గణనీయమైన పురోగతి గురించి చర్చించబడుతుంది. ఈ సమావేశంలో చర్చించే ఇతర ప్రాధాన్యత్యాంశాలతో పాటుగా "రేపటి నగరాలకు ఆర్థిక తోడ్పాటు: సమ్మిళిత, స్థితిస్థాపకంగా మరియు స్థిరంగా"అనే ప్రధాన ప్రాధాన్యతపై కూడా చర్చలు జరగనున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశాల్లో ప్రతినిధుల కోసం పలు అధికారిక సమావేశాలతో పాటుగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అధికారిక చర్చలతో పాటు, ప్రతినిధులు రిషికేశ్ యొక్క గొప్ప సంస్కృతి మరియు అందమైన ప్రకృతి దృశ్యాలను గురించి తెలుసుకొంటారు. అధికారులు జూన్ 28 మధ్యాహ్నం ప్రతినిధుల కోసం విహారయాత్రను కూడా ఏర్పాటు చేశారు. ఐడబ్ల్యుజీ సమావేశాల నేపథ్యంలో రెండు వైపు ఈవెంట్‌లు కూడా ప్లాన్ చేయబడ్డాయి. జూన్ 26న, ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ భాగస్వామ్యంతో "సుస్థిర నగరాలకు రోడ్‌మ్యాప్‌పై ఉన్నత స్థాయి సెమినార్" కూడా నిర్వహించబడుతుంది. ఈ మూడు సెషన్‌లలో జరిగే చర్చలు సాంకేతికత, ఇన్‌ఫ్రాటెక్, డిజిటలైజేషన్ పాత్రను అన్వేషించడంతో పాటు వాతావరణ మార్పు నుండి మౌలిక సదుపాయాల స్థితిస్థాపకత, వేగవంతమైన పట్టణీకరణ మరియు సమగ్రత వరకు కీలక సవాళ్లను వినడానికి జీ20 నిర్ణయాధికారులను అనుమతిస్తుంది. ఇండోనేషియాలో ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన కొత్త నగర అభివృద్ధి నుసంతారాను ప్రారంభించడంలో ప్రతినిధులు ప్రత్యేక దృక్పథం నుండి నేర్చుకుంటారు. చాలా మంది అంతర్జాతీయ మరియు జాతీయ నిపుణులు చర్చలో పాల్గొంటున్నారు. జూన్ 27న, "భారతదేశాన్ని ఒక ఎంఆర్ఓ హబ్‌గా మార్చడంపై రౌండ్ టేబుల్'' ఎంఆర్ఓ స్పేస్‌లో భారతదేశం అందించే అవకాశాల గురించి చర్చించడానికి ఒక ఎజెండాతో షెడ్యూల్ చేయబడింది. ఉత్తరాఖండ్ యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ఆస్వాదించడానికి మరియు స్థానిక వంటకాలను ఆస్వాదించడానికి అవకాశాన్ని అందించడానికి ప్రతినిధులకు "రాత్రి భోజ్ పర్ సంవాద్'' (విందుపై సంభాషణ) కోసం కూడా ఆతిథ్యం ఏర్పాటు చేయడమైంది. ప్రెసిడెన్సీ ప్రతినిధులు 2023 జూన్ 26న "యోగా రిట్రీట్"ని కూడా ప్లాన్ చేసింది.

'వైఎస్సార్ లా నేస్తం' నిధులు విడుదల - దేశంలో ఎక్కడ ఇలాంటి పథకం లేదన్న జగన్

న్యూఢిల్లీ, జూన్ 26: 'వైఎస్సార్ లా నేస్తం' పథకం నిధులను ఏపీ సీఎం జగన్ ఈరోజు విడుదల చేశారు. తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 2023-24 సంవత్సరానికి మొదటి విడత 'వైయస్ఆర్ లా నేస్తం' కింద రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 2,677 మంది యువ న్యాయవాదుల ఖాతాల్లో నెలకు రూ.5 వేల స్టైఫండ్ చొప్పున ఫిబ్రవరి నుంచి జూన్ వరకు రూ.6,12,65,000 కోట్ల ఆర్థిక ప్రోత్సాహకాన్ని బటన్ నొక్కి విడుదల చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ,నాలుగు సంవత్సరాలుగా వైఎస్సార్ లా నేస్తం అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు. ఇలాంటి పథకం, ఇలాంటి ఆలోచన దేశంలో ఏ రాష్ట్రంలో లేదని జగన్ అన్నారు. కేవలం ఏపీలో మాత్రమే ఇలాంటి పథకాన్ని చూస్తున్నారని చెప్పారు.లా కోర్సు పూర్తి చేసిన వారు ప్రాక్టీసు పరంగా నిలదొక్కుకోవాల్సిన అవసరం ఉందని, వారికి తోడుగా నిలిచేందుకు వైఎస్సార్ లా నేస్తం తీసుకొచ్చామని చెప్పారు. వారికి ప్రతి నెలా రూ.5 వేల చొప్పున ఏడాదిలో రూ.60 వేలు ఇస్తున్నామని చెప్పారు. మూడేళ్లలో ఇలా ఒక్కొక్కరికీ రూ.1.8 లక్షలు ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటి దాకా 5,781 మందికి మేలు చేశామని, మొత్తంగా రూ.41.52 కోట్లు జూనియర్ లాయర్లకు ఇచ్చామని చెప్పారు. ప్రభుత్వం తరపు నుంచి న్యాయవాదులను కోరేది ఒక్కటేనని జగన్ అన్నారు. "జూనియర్లుగా ఉన్న న్యాయవాదులకు ఈ పథకం వల్

మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిరోధకంపై అవగాహన

మెదక్, జూన్ 26:(నేటినిజం ప్రతినిధి):ఈరోజు జిల్లా మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిరోధకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ అధికారి గారు మాట్లాడుతూ మాదకద్రవ్యాలు నిర్మూలించడం మన అందరి బాధ్యత అని ఈ మాదకద్రవ్యాల వాడకం వల్ల ఎన్నో వేల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అలాగే యుక్తవయసు లోనూ ఉన్న యువతి యువకులు ఈ డ్రగ్స్ ను తీసుకొని వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని వాటిపై అవగాహన కలిగించి వాటిని నిర్మూలించడం మన అందరి బాధ్యత అని చెప్పడం జరిగింది అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా డీఎస్పీ సైదులు సార్ గారు మాట్లాడుతూ డ్రగ్స్ ను యుక్త వయసు వారే కాకుండా ప్రముఖ పారిశ్రామికవేత్తలు సెలబ్రిటీలు కూడా వాడుతున్నారని అలాంటి వాటికి యువకులు దూరంగా ఉండి వాటిని నిర్మూలించాలని తెలియజేశారు నేటి యువకులే రేపటి దేశ భవిష్యత్తు కాబట్టి అలాంటి దుర అలవాట్లకు దూరంగా ఉండి వారి కుటుంబాలను మరియు తోటి వారి జీవితాలను కూడా కాపాడాల్సిన బాధ్యత యువకులపై ఉందని చెప్పడం జరిగింది అంతకుముందు మెదక్ లోని రాందాస్ చౌరస్తా నుండి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల వరకు యువకులు అధికారులు కలిసి ర్యాలీ తీయడం జరిగింది, ర్యాలీకి జిల్లా డిఎస్పి సార్ గారు పచ్చ జెండా ఊపి ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ అధికారి బ్రహ్మాజీ మేడం గారు జిల్లా డీఎస్పీ సైదులు సార్ గారు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ నవీన్ సార్ డిఐఇఓ సత్యనారాయణ సార్ గారు విజన్ ఎన్జీవో అపర్ణ మేడం గారు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ గౌడ్ గారు ఈవో పద్మలత మేడం గారు మెదక్ లోని వివిధ కళాశాలలకు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

భూ తగాదా .. కర్రలు,గొడ్డళ్లు, కత్తులతో దాడి -ముగ్గురు బలి

ఆదిలాబాద్, జూన్ 26:రెబ్బెన మండలం జక్కులపల్లి గ్రామంలో సోమవారం జరిగిన భూతగాధాల ఘర్షణలో ముగ్గురు బలయ్యారు. భూ విషయంలో రెండు కుటుంబాలు ఒకరిపై ఒకరు కర్రలు గొడ్డలి కత్తులతో దాడి చేసుకున్నాయి. ఈ ఘటనలో ముగ్గురు లింగయ్య నరసయ్య బతుకమ్మ మృతి చెందారు మరొకరు తీవ్రంగా గాయపడ్డారు అతని పరిస్థితి కూడా విషమంగా ఉందని గ్రామస్తులు తెలిపారు . దీనిపై మరింత సమచారం తెలియాల్సి ఉంది.

మాల్దీవుల 24వ బ్యాచ్ సివిల్ సర్వెంట్లకు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన ఎన్.సి.జి.జి

న్యూఢిల్లీ, జూన్ 26:విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) భాగస్వామ్యంతో నిర్వహించబడిన మాల్దీవుల పౌర సేవకుల 2-వారాల సామర్థ్య పెంపు కార్యక్రమం (సీబీపీ) జూన్ 23, 2023న ముగిసింది. 2024 నాటికి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ మరియు గవర్నెన్స్ రంగంలో 1,000 మంది పౌర సేవకుల నైపుణ్యాలు మరియు సామర్థ్యాలను పెంపొందించడానికి మాల్దీవుల ప్రభుత్వంతో ఎన్.సి.జి.జి. అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందంలో భాగంగా, ఎన్.సి.జి.జి.ఇప్పటికే మాల్దీవులకు చెందిన 685 మంది అధికారులకు శిక్షణ ఇచ్చింది. మాల్దీవుల పౌర సేవకుల కోసం సామర్థ్య నిర్మాణ కార్యక్రమం విజయవంతంగా ముగియడం.. భాగస్వామ్య విలువలు మరియు సహకార స్ఫూర్తిని ఏకీకృతం చేయడాన్ని సూచిస్తుంది.. ఇది ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ యొక్క 'పొరుగువారికి మొదటి ప్రాధాన్యత' విధానానికి నిదర్శనంగా నిలుస్తుంది. వినూత్న విధానాలను స్వీకరించడం ద్వారా, కార్యక్రమం నుండి సేకరించిన పాఠాలను చేర్చడం ద్వారా, అధికారులు వారు సేవ చేసే ప్రజల శ్రేయస్సు మరియు సంక్షేమాన్ని పెంపొందించడానికి సమర్థవంతంగా దోహదపడతారు. పౌరులందరికీ గృహావసరాలు, వంటగ్యాస్, విద్య, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక సేవలు, నైపుణ్యాభివృద్ధి వంటి ఇతర అవసరాలకు భరోసా కల్పించడంలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ యొక్క తిరుగులేని నిబద్ధతను గుర్తిస్తూ.. అధికారులు ఈ కార్యక్రమాలను అనుకరించి జీవన సౌలభ్యాన్ని పెంపొందించడంలో గణనీయమైన ప్రగతిని సాధించాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు. ఈ ప్రాథమిక సౌకర్యాలను సమర్థవంతంగా అందించాలనే తమ సాధనలో వేగం మరియు స్కేల్‌తో పనిచేయడం మరియు ఎటువంటి అంశాన్ని వదలకుండా అన్ని అంశాలలో శిక్షణ యొక్క ప్రాముఖ్యతను డీజీ ఈ సందర్భంగా నొక్కిచెప్పారు.

బాగా చదువుకున్న మరియు నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్ అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తుందన్నారు. ప్రపంచ రంగంలో ఆవిష్కరణ, ఉత్పాదకత మరియు పోటీతత్వాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. విద్యా రంగంపై ప్రభావం చూపే విధానాల రూపకల్పనలో మరియు అమలు చేయడంలో సివిల్ సర్వెంట్లు కీలకపాత్ర పోషిస్తున్నందున, సివిల్ సర్వెంట్లకు ప్రత్యేకమైన బాధ్యత ఉందని శ్రీ భరత్ లాల్ ఉద్ఘాటించారు. విద్యకు సమానమైన ప్రాప్యతను అందించాలని, అభ్యాస అవకాశాలలో అంతరాలను పరిష్కరించాలని మరియు నైపుణ్యాభివృద్ధికి సమగ్ర విధానాన్ని ప్రోత్సహించాలని ఆయన వారిని కోరారు. 24 గంటల నీరు మరియు విద్యుత్ సరఫరా మరియు తగినంత పారిశుధ్య సౌకర్యాలు వంటి అవసరమైన సౌకర్యాల ఏర్పాటు ద్వారా మహిళలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం యొక్క ప్రాముఖ్యతను డీజీ ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. ప్రాథమిక సౌకర్యాల ఏర్పాటు ద్వారా మహిళలకు సాధికారత కల్పించడం ఆర్థిక ఫలితాలను పెంచడమే కాకుండా లింగ సమానత్వాన్ని పెంపొందిస్తుంది. ఆర్థిక కార్యకలాపాలలో వారి సమాన భాగస్వామ్యాన్ని నిర్ధారించడం ద్వారా, సమాజాలు తమ మానవ మూలధనం యొక్క పూర్తి సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయగలవు మరియు స్థిరమైన వృద్ధిని ముందుకు తీసుకుపోగలవని ఆయన అన్నారు. డిజిటల్ విప్లవం యొక్క సంభావ్యతను ఉపయోగించుకోవడం మరియు డిజిటల్ పాలనను ముందుకు తీసుకెళ్లే సాధనంగా సరికొత్త ఐటీ ఆవిష్కరణలను స్వీకరించడం కోసం పౌర సేవకులు అవసరంపై ఆయన గణనీయమైన దృష్టి పెట్టారు. డిజిటల్ సాధనాలు మరియు వేదికల స్వీకరణ వేగవంతమైన నిర్ణయం తీసుకోవడాన్ని, మెరుగైన డేటా నిర్వహణను మరియు ప్రభుత్వ సేవలకు ప్రాప్యతను పెంచడానికి వీలు కల్పిస్తుంది, తద్వారా పాలన యొక్క మొత్తం సామర్థ్యం మరియు ప్రభావాన్ని పెంచుతుందన్నారు. మార్పు ఏజెంట్లుగా వారి పాత్రను మరియు స్థానిక పరిస్థితులపై వారి లోతైన అవగాహనను గుర్తిస్తూ, విధానాలను విజయవంతంగా అమలు చేయడంలో మరియు వారి సంబంధిత డొమైన్‌లలో అనుకూలమైన ఫలితాలను సాధించగల సామర్థ్యంపై విశ్వాసం వ్యక్తం చేశారు.

వివిధ పథకాలపై అవగాహన చర్యలు..

కార్యక్రమ అవలోకన విషయమై కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ బి. ఎస్. బిష్ట్ మాట్లాడుతూ.. 24వ సామర్థ్య పెంపు కార్యక్రమంలో ఎన్.సి.జి.జి. దేశంలో చేపట్టిన వివిధ కార్యక్రమాల విశేషాలను వారితో పంచుకుందని అన్నారు. మారుతున్న పాలనా నమూనా, కేంద్రీకృత ప్రజా ఫిర్యాదుల పరిష్కారం మరియు పర్యవేక్షణ వ్యవస్థ, భారతదేశం మాల్దీవుల సంబంధాలు, ఆధార్: సుపరిపాలన సాధనం, ప్రజా విధానాల అమలు, మహిళలను సమ్మిళిత పాలన, ప్రజా పరిపాలనలో ఆవిష్కరణ, డిజిటల్ గవర్నెన్స్ మరియు పబ్లిక్ సర్వీస్ డెలివరీ, స్మార్ట్ సిటీ అభివృద్ధి, అందరికీ గృహనిర్మాణం, డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించడం, వివిధ అభివృద్ధి పథకాల నుండి ఉత్తమ పద్ధతులు, పట్టణ పాలన, తాగునీటి కోసం తక్కువ ధరలో డీశాలినేషన్, వాతావరణ మార్పు, పర్యాటకం, జల్ జీవన్ మిషన్, ఇ-గవర్నెన్స్ మరియు డిజిటల్ ఇండియా ఉమంగ్, నాయకత్వం, సమన్వయం మరియు కమ్యూనికేషన్, ముద్రా యోజన, పేదరిక నిర్మూలన కార్యక్రమాలు, ఆరోగ్య సంరక్షణ పాలన, పారిశుధ్యం మరియు ప్రజారోగ్య ప్రవర్తన, వృత్తాకార ఆర్థిక వ్యవస్థ, నైపుణ్యం కలిగిన భారతదేశం, అవినీతి వ్యతిరేక వ్యూహాలు, హిందూ మహాసముద్ర ప్రాంతం పట్ల భారతదేశం యొక్క విధానం తదితర అంశాలను గురించి శిక్షణనిచ్చారు. విభిన్న శ్రేణి అభివృద్ధి ప్రాజెక్టులు మరియు సంస్థలపై సమగ్ర అవగాహనను అందించడానికి జాగ్రత్తగా నిర్వహించబడిన సందర్శనలలో పాల్గొనే అవకాశం ఉంది. వేటి సందర్శనలలో, పాల్గొనేవారు డెహ్రాడూన్‌లోని స్మార్ట్ సిటీ, సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమీషన్, ప్రధానమంత్రి సంగ్రహాలయ వంటి వాటిని విక్షించే అవకాశాన్ని పొందారు. ఇది పాలన యొక్క ఆచరణాత్మక అంశాల గురించి వారి జ్ఞానాన్ని సుసంపన్నం చేసింది. 24వ సీబీపీని మాల్దీవుల కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ బీ. ఎస్. బిష్ట్, కో-కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ సంజీవ్ శర్మ, ఎన్.సి.జి.జి. మొత్తం సీబీపీ బృందం పర్యవేక్షించారు. పాఠ్యప్రణాళిక అభివృద్ధి, సెషన్ సమన్వయం మరియు జ్ఞాన వ్యాప్తికి వారి సహకారం పాల్గొనేవారికి సమగ్రమైన మరియు ప్రభావవంతమైన అభ్యాస అనుభవాన్ని రూపొందించడంలో కీలకపాత్ర పోషించింది.

భవిష్యత్ కార్యచరణ ప్రణాళికను రూపొందించేందుకు చింతన శిబిర్‌ను నిర్వహించిన న్యాయ, చట్ట మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, జూన్ 26:న్యాయ వ్యవహారాల విభాగం, శాసన విభాగం ఆదివారం న్యూఢిల్లీలో అత్యంత విజయవంతమైన చింతన్ శిబిర్‌ను నిర్వహించాయి. కేంద్ర చట్ట, న్యాయ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి (ఇన్‌ఛార్జి) శ్రీ అర్జున్ రామ్ మేఘ్‌వాల్, న్యాయ కార్యదర్శి డాక్టర్ నితేన్ చంద్ర, శాసన విభాగ ప్రస్తుత ఇన్‌ఛార్జి కార్యదర్శి శ్రీ ఎస్.కె.జి. రహాతే, కార్యక్రమంలో గెస్ట్ స్పీకర్ ఐటిఎటి డబికె విధాత్రి అధ్యక్షులు శ్రీ జి.ఎస్.పన్నువంటి ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరై, పాల్గొన్నారు.

సంప్రదాయ పద్ధతిలో జ్యోతి ప్రజ్వలన, ప్రముఖులకు ఔపచారిక సత్కారంతో శిబిరం ప్రారంభమైంది. జీవితంలోని వివిధ కోణాలలో చట్టం మరియు న్యాయ మంత్రిత్వ శాఖ ప్రాముఖ్యతను, విజయాలకు అద్దం పడుతూ, యావత్ భారతదేశ వృద్ధిలో దాని సహకారాన్ని వివరించే ఒక క్లుప్త సమాచార వీడియో డాక్యుమెంటరీని విభాగం ప్రారంభించింది.

అదనంగా, ఈ సందర్భానికి మరింత ప్రాముఖ్యతను జోడిస్తూ, డిఒఎల్ఎ ఎట్ ఎ గ్లాన్స్: 2022-23 శీర్షికతో ఒక కాఫీ టేబుల్ పుస్తకాన్ని ఈ కార్యక్రమం సందర్భంగా విడుదల చేశారు. ఇది 2022-23వ సంవత్సరంలో కొనసాగుతున్న పని, విజయాల వివరణాత్మక వివరణను కలిగి ఉండి, ఉద్యోగుల అవిశ్రాంత ప్రయత్నాలు, సామూహిక విజయానికి నిదర్శనంగా నిలుస్తుంది.

న్యాయ కార్యదర్శి డాక్టర్ నితేన్ చంద్ర స్వాగతోపన్యాసాన్ని చేయగా, శాసన విభాగం ఇన్‌ఛార్జి కార్యదర్శి శ్రీ ఎస్.కె.జి. రహాతే ప్రసంగించారు. కార్యక్రమంలో కీలకోపన్యాసం చేసిన శ్రీ అర్జున్ రామ్ మేఘ్‌వాల్ శ్రోతలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, శిబిరాన్ని ఏర్పాటు చేసిన విభాగాన్ని ప్రశంసించారు. కొనసాగుతున్న కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్ళేందుకు, పౌరులందరికీ న్యాయం సమానంగా అందుబాటులో ఉంచేందుకు తన అంకితభావాన్ని పునరుద్ఘాటించారు. కాలం చెల్లిన చట్టాలను రద్దు చేసి, సంక్లిష్టమైన వాటిని సరళీకృతం చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతూ, ఈ ప్రయత్నాల ద్వారా న్యాయస్థానాలపై భారాన్ని తగ్గించడం పట్ల తన నిబద్ధతను వ్యక్తం చేశారు.

గౌరవ వక్త బి.కె. విధాత్రి ప్రసంగిస్తూ, హాజరైన వారిని సంభాషణలో నిమగ్నం చేస్తూ, తమ కంప్యూటర్ జోన్ (సౌకర్య క్షేత్రం) నుంచి బయటకు వచ్చి, బేధాలను అంతం చేసి, ఒక సంఘటిత బృందంగా తమ లక్ష్యాలను సాధించేందుకు కలిసి పని చేసేందుకు వారిని ప్రేరేపించడంతో పాటు పని ఒత్తిడి, భారాన్ని పోరాడే స్ఫూర్తిని పెంపొందించారు.

ప్రేరణాత్మక సెషన్ తర్వాత, న్యాయ వ్యవహారాల విభాగం, శాసన విభాగం, ఆదాపు పన్ను అప్పెలేట్ ట్రిబ్యునల్, కేంద్ర ఏజెన్సీ సెక్షన్ ప్రతినిధులు తమ తమ ప్రెజెంటేషన్లు ఇచ్చారు. 2049కి ముందు భారతదేశం విశేష వృద్ధిని సాధించేందుకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ దార్శనికత అయిన భారత స్వాతంత్ర్య అమృత్‌కాల్‌కు అనుగుణమైన భవిష్యత్ కార్యాచరణపై చర్చించడమే కాక, విభాగాలు ఇప్పటివరకూ సాధించిన విజయాల సమగ్ర సమీక్ష గురించి ఈ ప్రెజెంటేషన్లలో వివరించారు.

అనంతరం, సిబ్బంది తమ అభిప్రాయాలను వ్యక్తం చేసేందుకు, సూచనలు చేసేందుకు, ప్రశ్నలు వేసేందుకు ప్రశ్నోత్తర సెషన్ ప్రారంభమైంది. ప్రతి అభిప్రాయానికి తగిన విలువను ఇవ్వడం ద్వారా అర్థవంతమైన చర్చలను పెంపొందించారు.

అదనపు కార్యదర్శి, న్యాయ సలహాదారు డాక్టర్ అంజు రతి రాణా వందన సమర్పణతో కార్యక్రమానికి ముగింపు పలికారు. అత్యంత ముఖ్యమైన చింతన్ శిబిర్‌ను విజయవంతంగా పూర్తి చేసినందుకు హాజరైన వారందరికీ ఆమె హృదయ పూర్వక అభినందనలు తెలుపుతూ, వారి అచంచలమైన నిబద్ధత, అంకితభావానికి ప్రతి ఒక్కరిగా ప్రగాఢ కృతజ్ఞతలు తెలిపారు.

స్వాతంత్ర సమరయోధుడు కుటుంబానికి న్యాయం చేయాలి

-కోవూరి మొగులయ్య గౌడ్ ఇచ్చిన పది ఎకరాల భూమిని వెంటనే ధరణిలో చేర్చాలి

-సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు, ఆందోళనలు

-చేపట్టిన- బహుజన సమాజ్ పార్టీ నాయకులు

-నిర్లక్ష్యం వహిస్తే తగిన బుద్ధి చెప్తాం-జాతీయ బీసీ సంక్షేమ సంఘం న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.

సంగారెడ్డి జూన్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: స్వాతంత్ర సమరయోధుడు కోవూరి మొగులయ్య గౌడ్ ఇచ్చిన పది ఎకరాల భూమిని వెంటనే ధరణిలో చేర్చాలని డిమాండ్ చేస్తూ సమాజ్ పార్టీ నాయకులు, బీసీ సంక్షేమ సంఘం ఆద్వర్యం లో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు, ఆందోళనలు చేపట్టారు. పది ఎకరాల భూ పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే స్వాతంత్ర సమరయోధుడు ఆశయాల మేరకు పనిచేస్తున్న 10 లక్షల మందితో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాల యంలో ప్రజావాణిలో డి.ఆర్.ఓ నగేష్ గారికి ఫిర్యాదు చేసారు.ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం న్యాయవాది కోవూరి సత్యనా రాయణ గౌడ్ మాట్లాడుతూ స్వాతం త్ర సమరయోధు డు కోవూరి మొగుల య్య గౌడ్ మెమో రియల్ ట్రస్ట్ ద్వారా స్వాతంత్ర సమరయోధుడు ఆశయాల కోసము తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచానికి ఆదర్శ రాష్ట్రంగా, అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, సంపూర్ణంగా పేదరికం నిర్మూలించిన రాష్ట్రంగా, తీర్చి దిద్దుట కోసం దేశభక్తి భావంతో నిరంతరం పనిచేస్తుంది అని అందుకు అధికారి కంగా స్వాతంత్ర సమరయోధుడు కోవూరి మొగులయ్య గౌడ్ గారికి సిద్ధాపురం గ్రామం, సర్కల్ కొండా పూర్,ఉమ్మడి మెదక్ జిల్లా(ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా) లో 10 ఎకరాల గైరాన్ భూమి, ఫైల్ నెంబర్ 02/1113/60, సర్వే నంబర్ 267 లో కేటాయించినారు అని తెలియజేస్తూ ఇట్టి విషయంలో కేంద్ర ప్రభుత్వం మంత్రులు మరియు రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్యులు హరీష్ రావు గారు , రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య గారు అదేవిధంగా ప్రజాసామ్యంలో కొనసాగుతున్న ప్రజల సంక్షేమం కోరే రాజకీయ పార్టీలు అన్నీ కూడా స్వాతంత్ర సమరయోధుడి ఆకాంక్షను నెరవేర్చుటలో భాగంగా అతనికి కేటాయించిన 10 ఎకరాల గైరాన్ భూమిని ఇప్పించుటలో సంపూర్ణ మద్దతును ప్రకటించాయి స్వాతంత్రం సాధించుకొని 75 సంవత్సరాలు గడిచిన కూడా 11 నెలల జైలు శిక్ష అనుభవించిన తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీ యుడు స్వతంత్ర సమరయోధుడు కోవూరి మొగులయ్య గౌడ్ కు న్యాయం జరగాలని అన్నారు.

రెండున కాంగ్రెస్ పార్టీలో చేరిక - ఖమ్మంలో బిఆర్ఎస్ ను మించే విధంగా సభ - పొంగులేటి

న్యూఢిల్లీ, జూన్ 26: జులై రెండో తేదిన ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే సభలో ఆ పార్టీ అధినేత రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు.. కొత్త ఢిల్లీలో ఆయన నేడు రాహుల్ గాంధీతో సమావేశమయ్యారు.. అలాగే ప్రయాంక గాంధీని కలిశారు.. ఈ సందర్భంగా మొత్తం 35 మంది నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ఆ పార్టీ ఒక జాబితాను విడుదల చేసింది.. ఆ జాబితాలో పొంగులేటి, జూపల్లి కృష్ణారావు తదితరుల పేర్లు ఉన్నాయి.. రాహుల్ ను కలిసిన అనంతరం పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ, కనీవిని ఎరుగని రీతిలో ఖమ్మం సభ జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ సభను మించి జులై 2న ఖమ్మం సభ ఉంటుందన్నారు.వ్యాపారమే ముఖ్యమనుకుంటే కాంగ్రెస్‌లో చేరేవాడిని కాదన్నారు. ఇప్పటికే తనకు ఇబ్బందులు మొదలయ్యాయని అన్నారు.

తెలంగాణ ఇస్తే మంచి జరుగుతుందని నాడు సోనియా భావించారని,అయితే . అధికారంలోకి వచ్చిన తర్వాత పాలకపక్షం ఏం చేస్తుందో అందరికీ తెలుసన్నారు. జనవరి 1కి ముందు, తర్వాత కూడా తాను మాట్లాడానని, ఆత్మీయ సమావేశాలు నిర్వహించి ప్రజలతో మాట్లాడమన్నారు.. ప్రజలలలో బిఆర్ఎస్ పట్ల, కెసిఆర్ పట్ల తీవ్ర వ్యతిరేకత ఉందని పేర్కొన్నారు? . పదవులొక్కటే మనుషులకు ముఖ్యం కాదంటూ . ప్రాంతీయ పార్టీ పెట్టడంపై అభిప్రాయ సేకరణ చేశామనన్నారు.. అయితే . కొత్త పార్టీతో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలుతుందని భావించామన్నారు పొంగులేటి. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలుతుందనే ప్రాంతీయపార్టీ పెట్టలేదన్నారు . భవిష్యత్తు కార్యాచరణపై ఎందరో మేధావులతో చర్చించామని,. ప్రాంతీయ పార్టీలో చేరాలని మేదావులు సూచించారని పేర్కొన్నారు.. అయితే . రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగిందని,. కర్నాటక విజయం మరింత పుంజుకుందని అన్నారు.. రాష్ట్రంలో బీజేపీ పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోందన్నారు.

సీఎం కేసీఆర్ స్కీముల పేరుతో మాయ చేస్తున్నారని.. మాయాగారడీలో కేసీఆర్ సిద్ధహస్తుడని విమర్శించారు. అన్ని పరిణామాలు బేరీజు వేసుకుని రాహుల్ కలవాలని నిర్ణయం తీసుకున్నామని పొంగులేటి వివరణ ఇచ్చారు. కేసీఆర్ గద్దె దించాలంటే గట్టి పార్టీతో ప్రయాణించాలని నిర్ణయించుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చినందుకు ప్రజలు కాంగ్రెస్‌కు రుణపడి ఉన్నారని అన్నారు. ఏపీలో పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినా.. తెలంగాణ రాష్ట్ర ఇచ్చారని పేర్కొన్నారు. మాయమాటలు చెప్పి ఉంటే 2014లోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేదన్నారు. మాయమాటలతో కేసీఆర్ రెండోసారి కూడా అధికారంలోకి వచ్చారని. మూడోసారి మాత్రం కెసిఆర్ ని అధికారంలోకి రానివ్వ బోమన్నారు..

మహారాష్ట్రలో బీఆర్ ఎస్ జోష్.. అడుగడుగునా ఘన స్వాగతం: నీలం మధు

మెదక్, జూన్ 26:(నేటినిజం ప్రతినిధి):ముఖ్యమంత్రి కేసీఆర్ మన రాష్ట్రంలోనే కాక మహారాష్ట్రలో కూడా దిగ్విజయంగా బీఆర్ఎస్ ను ముందుకు నడిపిస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మహారాష్ట్రలో జరుగబోయే సభకు భారీ కాన్వాయ్ లతో వెళుతున్న సందర్భంగా ఇస్నాపూర్ లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ నాయకులు, కార్యకర్తలతో భారీగా పార్టీ జెండాలతో ఘన స్వాగతం పలికారు. దీనికి ముఖ్యమంత్రి కేసీఆర్ నీలం మధు ముదిరాజ్ కు చేయి ఊపుతూ సాదరంగా ముందుకు సాగారు.

రాష్ట్రంలోనే కాక దేశంలో కూడా కీలక నేతగా మారనున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు.

ఇతర రాష్ట్రాల నాయకులు సైతం అందరి చూపు బీఆర్ఎస్ వైపే ఉందని తెలిపారు. మూడోసారి ముఖ్యమంత్రి అవ్వడమే కాకుండా దేశంలో పెను సంచలనాలు తీసుకొస్తారని తెలిపారు జాతీయ పార్టీగా అతి త్వరగా ఎదిగి దేశ ప్రజలకు మంచి భవిష్యత్తు ఇస్తుందని అన్నారు.

ప్రజలు కూడా వారి సంక్షేమం చూసే నాయకుడిని వదులుకోబోరని ఆయన తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలు ఆయన వెంట ఉండి బీఆర్ఎన్ ను అఖండ విజయంతో గెలిపిస్తారని అన్నారు. కార్యక్రమంలో వేల సంఖ్యలో బిఆర్ఎస్ కార్యకర్తలు,ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు వారానికి అయిదు రోజులు పని - మరో ఏడాది పొడిగింపు

అమరావతి, జూన్ 26: ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్‌కు జగన్ శుభవార్త చెప్పారు. హెచ్ఓడీ కార్యాలయాలు, సెక్రటేరియట్, హైకోర్టు, అసెంబ్లీ తదితర చోట్ల వర్క్ చేస్తున్న ఎంప్లాయిస్‌కు 5 రోజులు పనిచేసే విధానాన్ని మరో సంవత్సరం పాటు పొడిగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు సీఎం జగన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో.. నేడు ఉత్తర్వులు వెలువడ్డాయి.

ఈ ఉద్యోగులకు ఉదయం 10 నుంచి సాయంత్రం 5.30 వరకూ పనివేళలు ఉంటాయి. గతంలో పొడిగించిన గడువు ఈనెల 27తో ముగియనుండటంతో ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు సర్కార్ మరో సంవత్సరం పొడిగించింది. దీంతో సీఎం జగన్‌కు ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఆయా కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కూడా ముఖ్యమంత్రి నిర్ణయంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

2016లో తొలుత ఈ విధానాన్ని అప్పటి టీడీపీ సర్కార్ ప్రారంభించింది. రాష్ట్రం విడిపోయిన తర్వాత సచివాలయం ఉద్యోగులు హైదరాబాద్ నుంచి అమరావతి వచ్చేందుకు అప్పుడు ప్రభుత్వం ఐదు రోజుల పని విధానాన్ని ప్రవేశపెట్టింది. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఈ విధానాన్ని కొనసాగిస్తూ వస్తున్నారు. తాజాగా మరో ఏడాది పొడిగించింది..

ఉభయ గోదావరి జిల్లాలోని 34లో ఒక్క సీటు కూడా వైసిపి ని గెలువనివ్వబోం -పవన్ కల్యాణ్

అమరావతి, జూన్ 26: 'యుద్ధం మొదలుపెట్టినప్పుడు ముందుగా చిన్న చిన్న కోటలు కొట్టాలి.. శివాజీ మహారాజ్ కూడా చిన్న చిన్న గెరిల్లా తరహా యుద్ధాలు చేసి, చిన్న ప్రాంతాలను మొదట స్వాధీనం చేసుకున్న తర్వాతే రాజ్యం సాధించాడు. మనం కూడా అదే బాటలో ముందుకు వెళ్దాం. ముందుగా ఉభయ గోదావరి జిల్లాలను వైసీపీ విముక్త ప్రాంతాలుగా చేద్దాం. ఇక్కడున్న 34 స్థానాల్లో ఒక్కటి కూడా వైసీపీ గెలవకూడదు. ఆ స్థాయిలో జనసైనికులు, జనసేన నాయకులు బలంగా పని చేయాల'ని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. సోమవారం నరసాపురంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థులతో ఆయన సమావేశం అయ్యారు.

ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "గోదావరి జిల్లాలను విముక్తం చేసేందుకు ? ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే అసాధ్యమేమీ కాదు. పుట్టీ పుట్టగానే అంతా నాయకులు అయిపోలేరు.. వైవీ సుబ్బారెడ్డిలాగా తెల్ల గెడ్డంతో పుట్టరు కదా? జగన్ రెడ్డి కూడా ముఖ్యమంత్రిగా పుట్టలేదు కదా? ముఖ్యమంత్రి కాకముందు ఆయన చేయాల్సిన దారుణాలన్నీ చేశారు. ఎస్సైని కూడా కొట్టారు. కడప జిల్లాలో ఆయన ఫ్రెండ్స్ వేటకు వెళ్తే పోలీసులు పట్టుకున్నారు. అప్పుడు ఎస్సైని వేసి కొట్టిన వ్యక్తి ఆయన. ఇప్పుడు వైసీపీ నాయకులు, వారి పిల్లలు కూడా అదే ఫాలో అవుతూ ఎస్పీ, డీఎస్పీలను కొడుతున్నారు. మన

వివిధ శాఖల మధ్య సమన్వయం సాధించి "హోల్ ఆఫ్ గవర్నమెంట్ అప్రోచ్" విధానంతో కార్యాచరణ ప్రణాళిక అమలు ... శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, జూన్ 26:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో మాదక ద్రవ్యాలను పూర్తిగా అరికట్టడానికి హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ అనుసరిస్తున్న కఠిన వైఖరి సత్ఫలితాలను ఇస్తోందని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా అన్నారు. వివిధ శాఖల మధ్య సమన్వయం సాధించి "హోల్ ఆఫ్ గవర్నమెంట్ అప్రోచ్" విధానంతో కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తూ ఫలితాలు సాధిస్తున్నామని ఆయన వివరించారు.

జూన్ 26 వ తేదీని "మాదకద్రవ్యాల దుర్వినియోగం , అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం"గా పాటిస్తున్న సందర్భంగా విడుదల చేసిన సందేశంలో కేంద్ర హోంమంత్రి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న అన్ని సంస్థలు, ప్రజలకు అభినందనలు తెలిపారు. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సిబి) అఖిల భారత స్థాయిలో 'నాషా ముక్త్ పఖ్వాడా' ను నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

భారతదేశంలో మాదకద్రవ్యాల వ్యాపారాన్ని అనుమతించం అని స్పష్టం చేసిన కేంద్ర హోం మంత్రి భారతదేశం మీదుగా ఇతర దేశాలకు మాదకద్రవ్యాల రవాణాను అనుమతించే ప్రసక్తి లేదన్నారు. మాదక ద్రవ్యాలను నిరోధించడానికి అమలు జరుగుతున్న కార్యక్రమంలో అన్ని జాతీయ సంస్థలు , ముఖ్యంగా ''నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో'' నిరంతరం కృషి చేస్తున్నాయి అని కేంద్ర హోం శాఖ తెలిపారు. కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా అమలు చేయడానికి హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ 2019లో నార్కో కోఆర్డినేషన్ సెంటర్ ను ప్రారంభించింది. ప్రతి రాష్ట్రంలో పోలీసు విభాగంలో యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటుఅయ్యింది. యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ మొదటి జాతీయ సమావేశం 2023 ఏప్రిల్ లో ఢిల్లీలో జరిగింది.

మాదకద్రవ్యాల దుర్వినియోగం, దుష్ప్రభావాలపై జాతీయ స్థాయి లో వివిధ సంస్థల సహకారంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని శ్రీ అమిత్ షా తెలిపారు. మాదక ద్రవ్యాల అణచివేతకు అమలు చేసిన కఠిన చర్యల వల్ల 2014-22 మధ్య కాలంలో 22,000 కోట్ల రూపాయల విలువ చేసే మాదక ద్రవ్యాలు పట్టుబడ్డాయని ఆయన తెలిపారు. 2006-13 లో పట్టుబడిన మాదక ద్రవ్యాల విలువ కేవలం రూ.768 కోట్ల రూపాయలుగా మాత్రమే ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న చర్యల వల్ల పట్టుబడిన మాదక ద్రవ్యాల విలువ దాదాపు 30 రెట్లు పెరిగిందన్నారు. గతంతో పోలిస్తే మాదక ద్రవ్యాల వ్యాపారులపై 181% ఎక్కువ కేసులు నమోదయ్యాయి. మాదక ద్రవ్యాల రహిత భారతదేశం పట్ల మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాలు తిరిగి వినియోగంలోకి రాకుండా చేయడానికి 2022 జూన్ లోపట్టుబడ్డ మాదక ద్రవ్యాలను నాశనం చేసే కార్యక్రమాన్ని ప్రారంభించామని శ్రీ అమిత్ షా తెలిపారు. కార్యక్రమం కింద ఇప్పటివరకు దేశవ్యాప్తంగా స్వాధీనం చేసుకున్న సుమారు 6 లక్షల కిలోల మాదకద్రవ్యాలు నాశనం అయ్యాయి. .

మాదక ద్రవ్యాల సాగు ని నాశనం చేయడానికి , ప్రజల్లో అవగాహన కల్పించడానికి అన్ని సంస్థలు, రాష్ట్రాల సమన్వయంతో కార్యక్రమాలు అమలు చేస్తున్న హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ "మాదకద్రవ్యాల రహిత భారతదేశం" కోసం అన్ని విధాలా కృషి చేస్తోందని మంత్రి అన్నారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా కార్యక్రమం విజయవంతం కాదు అని స్పష్టం చేసిన శ్రీ షా దేశ ప్రజలందరూ తమను, తమ కుటుంబాన్ని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. యువతను, సమాజాన్ని నాశనం మాదక ద్రవ్యాలు నాశనం చేస్తున్నాయని శ్రీ అమిత్ షా ఆవేదన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా ద్వారా సంపాదిస్తున్న అక్రమ ఆదాయం దేశ భద్రతకు వ్యతిరేకంగా వినియోగం అవుతుందన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా అమలు జరుగుతున్న కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని తమ చుట్టూ జరుగుతున్న మాదకద్రవ్యాల వ్యాపారం గురించి భద్రతా సంస్థలకు తెలియజేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సమిష్టి కృషితో మాదక ద్రవ్యాల సమస్య పరిష్కారం అవుతుంది అని శ్రీ అమిత్ షా అన్నారు. సమిష్టి కృషితో రూపుమాపగలమని, 'మాదక ద్రవ్య రహిత భారత్'లక్ష్యం సాధ్యం అవుతుందని శ్రీ అమిత్ షా అన్నారు. 'మాదక ద్రవ్య రహిత భారత్ నిర్మాణానికి మోదీ ప్రభుత్వం చేస్తున్న కృషికి సహకరిస్తున్న ఎన్‌సిబి, ఇతర సంస్థలకు మంత్రి అభినందనలు తెలిపారు. విజయం సాధించే వరకు కృషి జరగాలని ఆయన కోరారు.

నేడు మధ్య ప్రదేశ్ ను సందర్శించనున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, జూన్ 26:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2023 జూన్ 27 వ తేదీ నాడు మధ్య ప్రదేశ్ ను సందర్శించనున్నారు.ప్రధాన మంత్రి ఉదయం పూట దాదాపు గా 10:30 గంటల కు, రాణి కమలాపతి రైల్ వే స్టేషన్ కు చేరుకొని వందే భారత్ రైళ్ళు అయిదింటి కి ప్రారంభ సూచకం గా ఆకుపచ్చటి జెండా ను చూపుతారు. మధ్యాహ్నం పూట సుమారు 3 గంటల వేళ లో ఆయన శాహ్ డోల్ లో జరిగే ఒక సార్వజనిక కార్యక్రమాని కి హాజరు అవుతారు. అక్కడ రాణి దుర్గావతి కి సమ్మానం కార్యక్రమం లో ఆయన పాలుపంచుకొని, సికల్ సెల్ అనీమియ ఎలిమినేషన్ మిశను ను ప్రారంభించనున్నారు; దీనితో పాటు ఆయుష్మాన్ కార్డుల పంపిణీ ని మొదలు పెడతారు. ప్రధాన మంత్రి శాహ్ డోల్ జిల్లా లోని పకరియా గ్రామాన్ని కూడా సందర్శిస్తారు.

భోపాల్ లోని రాణి కమలాపతి రైల్ వే స్టేషన్ లో ఏర్పాటు చేసిన ఒక సార్వజనిక కార్యక్రమం లో ప్రధాన మంత్రి పాల్గొని, అయిదు వందే భారత్ ఎక్స్ ప్రెస్ లకు ప్రారంభ సూచక జెండా ను చూపెడతారు. ఆ అయిదు వందే భారత్ రైళ్ళ లో రాణి కమలాపతి-జబల్ పుర్ వందే భారత్ ఎక్స్ ప్రెస్; ఖజురాహో-భోపాల్-ఇందౌర్ వందే భారత్ ఎక్స్ ప్రెస్; మడ్ గాంవ్ (గోవా)-ముంబయి వందే భారత్ ఎక్స్ ప్రెస్; ధారవాడ-బెంగళూరు వందే భారత్ ఎక్స్ ప్రెస్ లతో పాటు హటియా-పట్ నా వందే భారత్ ఎక్స్ ప్రెస్ లు ఉన్నాయి.

రాణి కమలాపతి-జబల్ పుర్ వందే భారత్ ఎక్స్ ప్రెస్ మహాకౌశల్ ప్రాంతం (జబల్ పుర్)ను మధ్య ప్రదేశ్ లోని కేంద్రీయ ప్రాంతం (భోపాల్)తో కలుపుతుంది. అంతేకాకుండా భేడాఘాట్, పచ్ మడీ, సత్ పుడా ల వంటి పర్యటక స్థలాల కు కూడా మెరుగైన సంధానం యొక్క లాభం అందనున్నది. ఈ రైలుబండి యొక్క వేగం ఇదే మార్గం లో ప్రస్తుతం అత్యంత వేగం గా నడుస్తున్న రైలు తో పోలిస్తే సుమారు గా ముప్పై నిమిషాలు తీవ్రం గా ఉంటుంది.

ఖజురాహో-భోపాల్-ఇందౌర్ వందే భారత్ ఎక్స్ ప్రెస్, మాల్ వా ప్రాంతం (ఇందౌర్) మరియు బుందేల్ ఖండ్ ప్రాంతం (ఖజురాహో) లను కేంద్రీయ ప్రాంతం (భోపాల్) తో కలుపనుంది. ఈ రైలు రంగ ప్రవేశం ద్వారా మహాకాలేశ్వర్, మాండూ, మహేశ్వర్, ఖజురాహో, పన్నా ల వంటి మహత్వపూర్ణ పర్యటన స్థలాల కు ప్రయోజనం చేకూరుతుంది. ఈ రైలుబండి ఇదే మార్గం లో ప్రస్తుతం నడుస్తున్న అత్యంత వేగవంతమైన రైలు తో పోలిస్తే ఇంచుమించు రెండున్నర గంటలు వేగం గా నడవనున్నది.

మడ్ గాంవ్ (గోవా)- ముంబయి వందే భారత్ ఎక్స్ ప్రెస్ గోవా యొక్క ఒకటో వందే భారత్ ఎక్స్ ప్రెస్ కానున్నది. ఈ రైలు ముంబయి లోని ఛత్రపతి శివాజీ మహారాజ్ టర్మినస్ నుండి గోవా లోని మడ్ గాంవ్ స్టేషన్ మధ్య నడుస్తుంది. ఈ రెండు స్థానాల ను కలిపే ప్రస్తుత రైలు వేగం తో పోల్చి చూసినప్పుడు ఈ రైలు ప్రయాణాని కి పట్టే కాలం లో దాదాపు గా ఒక గంట సేపు ను ఆదా చేయడం లో సాయపడుతుంది.

ధారవాడ-బెంగళూరు వందే భారత్ ఎక్స్ ప్రెస్ కర్నాటక లోని ముఖ్య నగరాలు అయినటువంటి ధారవాడ, హుబ్బల్లి మరియు దావణగెరె లను రాష్ట్ర రాజధాని నగరం బెంగళూరు తో కలుపుతుంది. ఈ రైలుబండి వల్ల యాత్రికుల కు, విద్యార్థుల కు, పారిశ్రామికవేత్తల కు ఎంతో మేలు చేకూరుతుంది. ఈ రైలు ఇదే మార్గం లో ప్రస్తుతం అత్యంత వేగం గా నడుస్తున్న రైలు తో పోల్చి చూసినప్పుడు దాదాపు గా అరగంట సేపు అధిక వేగం తో ప్రయాణిస్తుంది.

హటియా-పట్ నా వందే భారత్ ఎక్స్ ప్రెస్ ఝార్ ఖండ్ మరియు బిహార్ లకు సంబంధించి ఒకటో వందే భారత్ రైలు కానుంది. పట్ నా కు మరియు రాంచీ కి మధ్య కనెక్టివిటీ ని వృద్ధి చెందింప చేసేటటువంటి ఈ రైలు పర్యటకుల కు, విద్యార్థుల కు మరియు వ్యాపారస్తుల కు ఒక వరప్రసాదం గా నిరూపణ కానుంది. ఇది ఈ రెండు స్థలాల ను కలుపుతూ ప్రస్తుతం నడుస్తున్న అత్యంత వేగవంతమైనటువంటి రైలు తో పోలిస్తే సుమారు ఒక గంట ఇరవై అయిదు నిమిషాల ప్రయాణ కాలాన్ని ఆదా చేయడం లో తోడ్పడనుంది.

శాహ్ డోల్ లో జరిగే ఒక సార్వజనిక కార్యక్రమం లో ప్రధాన మంత్రి పాలుపంచుకొని, నేశనల్ సికల్ సెల్ అనీమియా ఎలిమినేశన్ మిశను ను ప్రారంభించనున్నారు. ఆయన లబ్ధిదారుల కు సికల్ సెల్ జెనెటిక్ స్టేటస్ కార్డుల ను కూడా పంపిణీ చేయనున్నారు.

సికల్ సెల్ వ్యాధి ని కలగజేస్తున్న తీవ్రమైన ఆరోగ్య సంబంధి సవాళ్ళ ను ఎదుర్కోవడం లో దోహదం చేయడం అనేది ఈ మిశన్ యొక్క ధ్యేయం గా ఉంది. ఈ మిశన్ ను ప్రారంభించడం అనేది 2047 వ సంవత్సరాని కల్లా సికల్ సెల్ డిజీజ్ ను ఒక సార్వజనిక ఆరోగ్య సమస్య స్థాయి నుండి పూర్తి గా మటుమాయం చేసే దిశ లో ప్రభుత్వం చేపట్టినటువంటి ప్రయాసల లో ఒక కీలకమైన మైలురాయి గా నిలవనుంది. నేశనల్ సికల్ సెకిల్ సెల్ అనీమియ మిశన్ ను 2023 కేంద్ర బడ్జెటు లో ప్రకటించడమైంది. దీనిని దేశం లోని 17 రాష్ట్రాల పరిధి లో 278 జిల్లాల లో అమలు చేయడం జరుగుతుంది. ఆ 17 రాష్ట్రాల లో గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, మధ్య ప్రదేశ్, ఝార్ ఖండ్, ఛత్తీస్ గఢ్, పశ్చిమ బంగాల్, ఒడిశా, తమిళ నాడు, కర్నాటక, అసమ్, ఉత్తర్ ప్రదేశ్, కేరళ, బిహార్, ఉత్తరాఖండ్ లతో పాటు ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలు కూడా ఉన్నాయి.

ప్రధాన మంత్రి మధ్య ప్రదేశ్ లో సుమారు 3.57 కోట్ల 'ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన' (ఎబి-పిఎమ్ జెఎవై) కార్డుల ను పంపిణీ చేయడాన్ని ప్రారంభించనున్నారు. ఆయుష్మాన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తం గా పట్టణ సంస్థ లు, గ్రామ పంచాయతీ లు మరియు డెవలప్ మెంట్ బ్లాకుల లో నిర్వహించడం జరుగుతున్నది. ఆయుష్మాన్ కార్డు ల పంపిణీ కార్యక్రమం సంక్షేమ పథకాల ను లబ్ధిదారుల లో ప్రతి ఒక్కరి కి అందించాలనే ప్రధాన మంత్రి దృష్టికోణాన్ని సాకారం చేసే దిశ లో వేసేటటువంటి ఒక అడుగు అని చెప్పాలి.

ఈ కార్యక్రమం లో 'రాణి దుర్గావతి గౌరవ్ యాత్ర' యొక్క ముగింపు సందర్భం లో రాణి దుర్గావతి కి పుష్పాంజలి ని ప్రధాన మంత్రి సమర్పించనున్నారు. ఈ యాత్ర ను రాణి దుర్గావతి యొక్క వీరత్వాని కి మరియు ప్రాణత్యాగానికి ప్రజాదరణ లభించేటట్లు చూడడాని కి మధ్య ప్రదేశ్ ప్రభుత్వం ద్వారా నిర్వహించడం జరుగుతున్నది. రాణి దుర్గావతి 16 వ శతాబ్దం మధ్య కాలం లో గోండ్ వానా ను ఏలిన రాణి గా ప్రసిద్ధి ని పొందారు. మొఘలుల కు వ్యతిరేకం గా స్వాతంత్ర్య పోరాటాన్ని జరిపినటువంటి ధైర్యం, సాహసాను కలిగిన, భయమన్నదే ఎరుగని అటువంటి యోధురాలి గా ఆమెను ఈనాటికీ ప్రజలు స్మరించుకోవడం జరుగుతున్నది.

ప్రధాన మంత్రి శాహ్ డోల్ జిల్లా లో పకరియా గ్రామాన్ని సందర్శించడం తో పాటు ఆదివాసి సముదాయం యొక్క అగ్రగామి వ్యక్తుల తో, స్వయం సహాయ సమూహాల తో, పిఇసిఎ ఖిపంచాయత్ (ఎక్స్ టెన్సన్ టు షెడ్యూల్డ్ ఏరియాస్) యాక్టు, 1996రి సమితుల యొక్క నేతల తో, విలేజ్ ఫుట్ బాల్ క్లబ్స్ యొక్క సారథుల తో కలసి మాట్లాడుతారు. ఆదివాసి మరియు లోక్ కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి వీక్షిస్తారు. అంతేకాకుండా ఆ పల్లె లో రాత్రి కి విందు కార్యక్రమం లో కూడా పాలుపంచుకోనున్నారు.

ఉచిత పథకాలు మీద ఉన్న ధ్యాస విద్య మీద లేదు

-రాజోలి వడ్డేపల్లి ఐజ విద్యార్థులు ఏమి పాపం చేశారు...

-జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్

జోగులాంబ గద్వాల జూన్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్;)ఉచిత పథకాలు మీద ఉన్న ధ్యాస విద్య మీద లేదని,రాజోలి వడ్డేపల్లి ఐజ విద్యార్థులు ఏమి పాపం చేశారని జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల అల్లంపూర్ తాలూకా కలిసి ఉన్నాయి గద్వాల తాలూకాలోని అన్ని మండలాల కేంద్రాలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు అయి నడుస్తున్నాయి, మన్నే ధరూర్ మండలానికి జ్యోతిరావు పూలే బిసి గురుకుల డిగ్రీ కాలేజ్ మంజురు చేశారు అల్లంపూర్ తాలూకాలోని ఏడు మండలాలు ఉండగా ఏడు మండలాల్లోని ఐజ మానవపాడు అల్లంపూర్ ఈ మూడు మండలాలకు మాత్రమే జూనియర్ కళాశాలలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అత్యధిక జనరధి గల శెర వేగంగా అభివృద్ధి చెందుతున్న వడ్డేపల్లి మున్సిపాలిటీ వడ్డేపల్లి మండల కేంద్రమైన శాంతినగర్ కు దాదాపు వడ్డేపల్లి రాజోలి మానవపాడు ఇటిక్యాల మండలాలకు చెందిన దాదాపు 40 50 గ్రామ ప్రజలు వివిధ పనుల నిమిత్తం శాంతినగర్ కి వస్తు పోతూ ఉంటారు, వడ్డేపల్లి రాజోలి మండలాల్లోని దాదాపు ప్రభుత్వ ప్రైవేటు ఆధ్వర్యంలో హైస్కూల్ ఉన్నాయి ఈ హై స్కూల్ నుంచి సంవత్సరానికి పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు దాదాపు 1200 మంది విద్యార్థులు పాసే బయటకు వస్తారు, ఆడపిల్లలు ఎక్కువగా ఉంటారు ఇందులో పాస్ అయిన విద్యార్థులు ఇంటర్మీడియట్ చదవాలంటే శాంతినగర్ లో లేక దూర ప్రాంతాలకు వెళ్లలేక ఆర్థిక భారం భరించలేక చాలామంది విద్యార్థులు చదువు మానేస్తున్నారు,తెలంగాణకు లాస్ట్ గ్రామాలు అత్యధికంగా ఆడపిల్లలు చదువుకుంటున్నారు ఈ ప్రాంత విద్యార్థులు ఏమి పాపం చేశారు శాంతినగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఉన్నది జూనియర్ కాలేజీ లేదు ఈ విషయం ప్రజా ప్రతినిధికి అధికారులకు పట్టదా??? వారికి కండ్లు ఉన్నాయా లేవా...??అని ప్రశ్నించారు.వీరు ఎవరి కోసం పని చేస్తున్నారో అర్థం కావడం లేదు...ఉచిత హామీలు ఇవ్వకుండా విద్యకు ప్రిఫరెన్స్ ఇవ్వండి కళాశాల ఏర్పాటు కోసం మండల కేంద్రమైన శాంతినగర్ లోని రవీంద్ర ఉన్నత పాఠశాల యజమాని వారి మూడెకరాల భూమి కళాశాల నడపడానికి అవసరమైన గదులను ఫర్నిచర్ ఇస్తామని రాసిచ్చారు,, సంబంధిత తాలూకా ప్రజా ప్రతినిధి జూనియర్ కళాశాలను మంజూరు చేయడంలో ఎందుకు అలక్ష్యంతో వ్యవస్తారో విద్యార్థులకు ప్రశ్నకంగా అయింది,,, పక్కన నియోజకవర్గ గద్వాల ప్రజాప్రతినిధి విద్యాపరంగా వారి ప్రాంతానికి కావాల్సిన అన్ని విద్యాసంస్థలను మంజూరు చేయించుకుంటున్నారు మల అలంపూర్ ప్రజా ప్రతినిధులు ఏం పని చేస్తున్నారు అర్థం కావడం లేదు అవసరమైన చోటలోకళాశాల మంజూరు చేయించి విద్యార్థుల బాధలు తీర్చాలని తల్లిదండ్రులు విద్య అభిమానులు ప్రజా సంఘాల నాయకులు యువకులు, విద్యార్థులు కోరుతున్నారు.

మరో మూడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు అటానమస్ హోదా..

హైదరాబాద్, జూన్ 26: తెలంగాణలోని కొత్తగా మరో మూడు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు అటానమస్ హోదా దక్కింది. ఆయా కాలేజీలు న్యాక్-ఏ గ్రేడ్‌ను దక్కించుకోవడంతో యూజీసీ అటానమస్ హోదాను కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నది. కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, నల్గొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ, నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీలకు అటానమస్ హోదా దక్కింది. గతేడాది రాష్ట్రంలోని 11 డిగ్రీ కాలేజీలకు అటానమస్ హోదాను పొందాయి. కొత్తగా మూడు కాలేజీలతో అటానమస్ హోదా దక్కించుకున్న కాలేజీల సంఖ్య మొత్తం 14 చేరింది.

అటానమస్ హోదా విషయంలో యూజీసీ కొంతకాలం కిందట పలు మార్పులు చేసింది. వర్సిటీలతో సంబంధం లేకుండా నేరుగా యూజీసీకి దరఖాస్తు చేసేలా పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. కాలేజీని ఏర్పాటు చేసి పది సంవత్సరాలై ఉండి, న్యాక్-ఏ గ్రేడ్ పొందితే ఆయా కాలేజీకి అటానమస్ హోదాను కల్పించనున్నది. తొలుత పదేండ్ల పాటు అటానమస్ హోదా ఇవ్వనుండగా.. 15 ఏండ్ల పాటు అటానమస్ హోదా కలిగి ఉంటే శాశ్వత అటానమస్ హోదాను ఇవ్వనున్నారు.

నీటిపారుదల శాఖ అధికారిణిపై దాడి అమానుషం - చర్యలకు జాక్ డిమాండ్

నిజామాబాద్, జూన్ 26:నిజామాబాద్ జిల్లాలో నీటిపారుదల శాఖ అధికారినిపై దాడి చేయడం అమానుష మని, దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్ కోరారు. నీటి పారుదల శాఖ మహిళా అధికారిని రాజ్య లక్ష్మి(ఏ ఈ ఈ) .ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో భాగంగా విధి నిర్వహణ లో వుండగా ఉండగా ఏ ఈ ఈకి ఆటంకం కల్పిస్తూ, అంతేకాకుండా సదరు మహిళా అధికారినిపై దాడి చేసిన నేపథ్యంలో, దాడికి నిరసనగాఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యం లో, జిల్లా చైర్మన్ అలుక కిషన్ అధ్యక్షతన. జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో కలిశారు. దాడికి పాల్పడిన నిందితులపై కఠినంగా శిక్షించాలని, వారిని శిక్షించే వరకు ఆందోళన ఆగదని తెలిపారు.

మహిళా ఉద్యోగికి న్యాయం జరిగేం తవరకు ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా సంఘం వారి వెంటే ఉంటుందని తెలిపారు, జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం నీటిపారుదల శాఖ అధికారులు, ఉద్యోగులను ఉద్దేశించి కిషన్ మాట్లాడుతూ? ఉద్యోగు లందరూ సమయస్ఫూర్తితో ఉండాలని. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించే వరకు ఎంప్లాయిస్ జేఏసీ ఉద్యో గినికి న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, మాజీ టీఎన్జీవో జిల్లా కార్యదర్శి, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ సంఘం అమృత్ కుమార్ , నీటిపారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఉ .బద్రినారాయణ, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ ం.ఉదయ్ కుమార్ , ఎగ్జిక్యూటివ్ ఇంజ నీర్ ంఖీ.అశోక్ కుమార్ , టీఎన్జీవో కేంద్ర సంఘ బాధ్య లు పొల శ్రీనివాస్, అర్బన్ యూనిట్ అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ హుస్సేన్, సత్యం, అతిక్ అహ్మద్, సంజీవయ్య ,ఉమా కిరణ్ నీటిపారుదల శాఖ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వందిరి స్వామి,ఐఖ.సునీత, అధికారులు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హై కోర్టు ఉత్తర్వులను అమలు చేయండి

-కస్తూర్బా పాఠశాలలో తొలగించిన టీచర్లను వెంటనే డ్యూటీలోకి తీసుకోవాలి

-కమిషనర్ కార్యాలయం ముట్టడి

హైదరాబాద్, జూన్ 26:కస్తూర్బా పాఠశాలలో పనిచేసే 937 టీచర్లను తొలగించడం అన్యాయమని వీరిని హై కోర్టు ఉత్తర్వుల ప్రకారం డ్యూటీలోకి తీసుకోవాలని డిమాండ్ తో వందలాది మంది టీచర్లతో నేడు విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడించారు. ఈ ముట్టడికి వివిధ జిల్లాల నుండి పెద్ద యెత్తున టీచర్స్ కదలివచ్చారు. ఈ ఉద్యమానికి నిరుద్యోగా జాక్ ఛైర్మన్ నీల వెంకటేష్ నాయకత్వం వహించారు. టిచర్లను నుద్దేశించి రాజ్య సభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ రెండు సంవత్సరాల క్రితం అక్టోబర్ మాసంలో ఫైనాన్స్ డిపార్ట్ మెంటు జి.ఓ.ఆర్.నెం. 1321 తేది: 19.10.2021 న ఇస్తూ కస్తుర్బా గాంధీ పాఠశాలల్లో 937 టిచర్ పోస్టులను మెరిట్ ఆధారంగా భర్తీ చేశారు. ప్రభుత్వ ఉ.ాలో కాంట్రాక్టు టీచరు గా భర్తీ చేయాలని స్పష్టంగా యుంది. కానీ విద్యాశాఖ అధికారులు మౌకికంగా చెప్పి తీసుకుంటున్నారు.కాని ఇటీవల ప్రభుత్వం వారు కస్తూర్బా పాఠశాలలో టీచర్స్ గా పని చేసేందుకు 1241 కాంట్రాక్ట్ టీచర్ల రిక్రూమెంట్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఇక్కడ ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినది యెమనగా 2021లో కస్తూర్బా పాఠశాలలో పని చేసేందుకు 937 కాంట్రాక్ట్ టీచర్లను నియమించారు. వీరు గత రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. వీరిని ఎలా తొలగిస్తారు. వీరు కూడా కాంట్రాక్ట్ టీచర్స్ గా రిక్రూట్ చేశారు. రెండు సంవత్సరాల బోధన అనుభవం యుంది. వీరిని తీసివేసి కొత్తవారిని రిక్రూట్మెంట్ చేయవలసిన అవసరం ఏముందని ప్రశ్నించారు.అయితే పని చేస్తున్న తాత్కాలిక పోస్టుల్లో మళ్లీ తాత్కాలిక ఉద్యోగులను నియమించవద్దని సుప్రీం కోర్టు ఆదేశాలు ఉన్నాయి. అలాగే ఈ రోజు హై కోర్టు వీరందరిని డ్యూటీలో కొనసాగించాలని తీర్పు ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా క్రిష్ణయ్య గుర్తు చేసారు.కావున 2021 నవంబర్ నుండి పని చేస్తున్న 937 టిచర్లను యదాతథంగా కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. వీరిని కాంట్రాక్టు టీచర్సుగా మారుసన్తూ వారినే యదాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో లో నీల వెంకటేష్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, తెలంగాణ బీసీ ఫ్రంట్ ఛైర్మన్ గోరేగే మల్లేశ్ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు అంజి, ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ, బీసీ సంఘ నాయకులు సుధాకర్, బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు ఎమ్. పృథ్వీ గౌడ్, సతీశ్, మల్లేశ్ యాదవ్, భాస్కర్,బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌లో భగ్గుమన్న భూతగాదాలు..

- ప్రత్యర్థుల దాడిలో మహిళ సహా ముగ్గురు మృతి

ఆసిఫాబాద్ జూన్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);భూ తగాదాలకు ఓ మహిళ ముగ్గురు బలయ్యారు. కొడవళ్లు, గొడ్డళ్లతో ప్రత్యర్థులు దాడి చేసుకోవడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నది. ఈ ఘటన ఆసిఫాబాద్ జిల్లా రెబ్బన మండలం జక్కులపల్లిలో సోమవారం చోటు చేసుకున్నది. భూతగాదాల నేపథ్యంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకున్నది. దాంతో ఓ వర్గంపై ప్రత్యర్థి వర్గం దాడికి గొడ్డళ్లు, కత్తులతో దాడికి దిగారు. విచక్షణారహితంగా దాడి చేయడంతో ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఓ మహిళ సైతం ఉన్నది. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడారని, వారిని మంచిర్యాల ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నట్లు సమాచారం.మృతులను మండల లింగయ్య, మండల నరసయ్య, గిరుగుల బక్కమ్మగా గుర్తించినట్లు తెలుస్తున్నది. ఘటనలో మండల సంతోష్, మండల దుర్గయ్య గాయపడ్డట్లుగా తెలుస్తున్నది. మధ్యాహ్నం సమయంలో జక్కులపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న భూమిలో ఈ ఘర్షణ జరిగిందని, ఈ క్రమంలోనే మాటామాటా పెరిగి దాడులు చేసుకునే వరకు వెళ్లినట్లు సమాచారం. దాడిలో దాదాపు 15 మంది కలిసి ఓ వర్గంపై దాడికి పాల్పడ్డట్లు సమాచారం. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ జరుపుతున్నారు. ఘటనకు సంబంధించి ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

నిరసన ఊరేగింపుల మధ్య వ్యాపారవేత్తల ఉప్పల్ బంద్

-గృహనిర్బంధాలు అక్రమ అరెస్టులు ల మధ్య కేటీఆర్ పర్యటన

Go Back

ఐకమత్యంతోనే ఏదైనా సాధించవచ్చు-మంత్రి గంగుల కమలాకర్

హైదరాబాద్, జూన్ 26:ఐకమత్యంగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చని, మున్నూరు కాపులు కలిసిమెలిసి ఉండాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం మున్నూరుకాపు మహాసభ ఆధ్వర్యంలో కాచిగూడలోని మ్యాడం అంజయ్య హాలులో మున్నూరుకాపు వివాహ పరిచయ వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రి గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం మున్నూరు కాపులకు 5 ఎకరాల భూమి, భవన నిర్మాణానికి రూ.5 కోట్లు ఇచ్చిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్నూరుకాపుల్లో ఐక్యతను పెంపొందించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నదని తెలిపారు. అనంతరం రాజ్యసభ సభ్యుడు రవిచంద్ర మాట్లాడుతూ మనసున్న మహారాజు సీఎం కేసీఆర్ సహకారంతో మున్నూరుకాపు కార్పొరేషన్ తీసుకువస్తానని హామీ ఇచ్చారు. మున్నూరు కాపులు జవాబుదారిగా ఉండాలన్నారు. ఈ వివాహ పరిచయ వేదికలో రాష్ట్ర వ్యాప్తంగా 250కి పైగా యువతి, యువకులు పాల్గొని వివాహ సంబంధాలు కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, కోశాధికారి హన్మంతరావు, వినోద్‌కుమార్, వివాహ పరిచయ వేదిక చైర్మన్ గోపాల రాధాకృష్ణ, కన్వీనర్ శ్రీనివాస్, రవేశ్‌కుమార్, అనిల్‌కుమార్, సురేశ్‌బాబు, శ్రీనివాసులు, జి.శ్రీకాంత్, సత్యేందర్, రమణాకర్, రవీందర్, మాణిక్యరావు, జ్ఞానేశ్వర్‌రావు, నత్యనారాయణ, నదానంద్, లెనిన్‌బాబు, ప్రవీణ్, రాధాకృష్ణ, సాయికృష్ణ, జైపాల్‌రెడ్డి, ప్రకాశ్, గంగారవి, సోమారపు అరుణ్, కైలాస్ రాకేశ్, క్రాంతికుమార్, రవికాంత్, భాస్కర్, ప్రహ్లాద్, తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ ను ముందుగా గుర్తిస్తే మరణాలు తప్పించవచ్చు

నిజామాబాద్, జూన్ 26: ప్రాణాంతకరమైన క్యాన్సర్ నుంచి కాపాడుకోవడానికి ఏకైక మార్గం ఆ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త పడటమేనని అందుకే ఈ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నామని. ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ జయని నెహ్రూ అన్నారు. ప్రాథమిక దశలోనే క్యాన్సర్ ను గుర్తించినట్లయితే వైద్యం ద్వారా నయం చేసుకోవచ్చని ఆమె అన్నారు. సోమవారం మల్లు స్వరాజ్యం ట్రస్ట్‌ఉ ఆల్ పెన్షనర్స్ యూనియన్ సంయుక్తంగా గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని నాందేవ్ వాడలోని ట్రస్ట్ భవనంలో ఏర్పాటు చేసిన క్యాన్సర్ స్క్రీనింగ్ మెడికల్ క్యాంపును ఆమె ప్రారంభించారు.

క్యాన్సర్ నిర్ధారిత పరీక్షలైన మెమోగ్రఫీ, ఎక్సరే, పాప్సనియర్ తదితర టెస్టులను ఉచితంగా చేసారు. దీనితో పాటుగా బీపి, షుగర్, గుండె వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసారు. డాక్టర్ రవీంద్రనాథ్ సూరి, డాక్టర్ స్నేహ, తదితర వైద్య సిబ్బంది, జిల్లా వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది క్యాంపుకు వచ్చిన వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేసారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ట్రస్ట్ అధ్యక్షులు శాస్త్రుల దత్తాద్రిరావు, ప్రధాన కార్యదర్శి కే రామ్మోహన్రావు, కోశాధికారి ఈవిల్ నారాయణ, ప్రసాద్ రావు, అందే సాయిలు, జార్జ్, దీననుజన, గ్రేస్ ఫౌండేషన్ ప్రతినిధులు హాజరయ్యారు. దాదాపు 150 మంది ఈ హెల్త్ క్యాంపులో టెస్ట్స్ ,వైద్యం, చికిత్స పొందారు.

కిలో టమోటా ధర రూ.100.. నెలలో ఎంత పెరిగిందంటే..?!

హైదరాబాద్, జూన్ 26: కిలో టమోటా ధర రూ.100.. నెలలో ఎంత పెరిగిందంటే..?! ఎన్ఐజీబీనీ । దేశవ్యాప్తంగా అన్ని మార్కెట్లలో కిలో టమోటా రూ.100 పలుకుతున్నది. దిగుబడి తగ్గడం, సరఫరా లేకపోవడంతో టమోటాల ధరలకు రెక్కలొచ్చాయి.

ప్రతి రోజు కూరల్లో టమోటాలు వాడుతుంటాం.. వేసవిలోనూ తక్కువ ధరకు అందుబాటులో ఉన్న టమోటాలు ఇప్పుడు దేశవ్యాప్తంగా అత్యధిక మార్కెట్లలో కిలో రూ.100 పలుకుతున్నది. హోల్ సేల్ మార్కెట్లలో రూ.65-70 మధ్య లభిస్తున్నాయి. వారం క్రితం వరకు హోల్ సేల్ మార్కెట్లో రూ.30-35 మధ్య పలికిన టమోటా రిటైల్ మార్కెట్లో రూ.40-50 మధ్య లభించాయి. కానీ రుతు పవనాలు ఆలస్యం కావడంతో రిటైల్ మార్కెట్లో కిలో టమోటా ధరలు దాదాపు రెట్టింపయ్యాయి.

మండు వేసవిలో అంటే గత నెలలో ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలతోపాటు దేశమంతటా కిలో టమోటా రూ.2-5 మధ్య పలికింది. కానీ, ఇప్పుడు కిలో టమోటా ధర కేవలం నెల రోజుల్లో 1900 రెట్లు పెరిగింది. ఢిల్లీ మార్కెట్లలో కిలో టమోటా రూ.70-100 మధ్య విక్రయిస్తున్నారు. మధ్య ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలో రూ.80-100 మధ్య ఉండగా, రాజస్థా?న్‌లో రూ.90 నుంచి రూ.110 మధ్య పలుకుతున్నాయి. పంజాబ్ లో రూ.60-80 మధ్య లభిస్తున్నాయి.

టమోటా ధర పెరుగుదలకు కారణాలు

పలు రాష్ట్రాల్లో వర్షాల కారణంగా టమోటా తోటలు దెబ్బ తిన్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో తీవ్రమైన వేడి వల్ల దిగుబడి తగ్గింది. ఇరుగు పొరుగు రాష్ట్రాల నుంచి టమోటాల సరఫరా గణనీయంగా తగ్గింది. గతంతో పోలిస్తే రైతులు టమోటా సాగు తగ్గించారని తెలుస్తున్నది.

హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి టమోటా సరఫరా తగ్గిపోవడంతో వారంలో హోల్‌సేల్ మార్కెట్లలో ధరలు రెట్టింపయ్యాయని ఢిల్లీలోని ఆజాద్ పూర్ హోల్ సేల్ మార్కెట్ వ్యాపారి అశోక్ గనోర్ తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి రవాణా ఖర్చులు పెరగడం వల్ల కూడా ధరలు పెరిగాయన్నారు.

రైతులు కూడా గిట్టుబాట ధర లభించక పోవడంతో టమోటా తోటల్లో రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడటం లేదు. ఫలితంగా టమోటా తోటలపై చీడ పీడలు పెరిగిపోయి దిగుబడి తగ్గిపోవడం కూడా ధరల తగ్గుదలకు కారణం అని మహారాష్ట్రలోని నారాయణ్ గావ్ ప్రాంత రైతు అజయ్ బెల్హెకర్ తెలిపారు.

ఇటీవల వచ్చిన బైపర్‌జోయ్ తుపాన్ కూడా టమోటా దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడిందని కొందరు నిపుణులు చెప్పారు. ఈ తుఫాను వల్ల గుజరాత్, మహారాష్ట్రల్లో పంట దిగుబడి తగ్గిపోయిందని. గుజరాత్ రాష్ట్రంలో పంట దిగుబడిపై తుఫాన్ ప్రభావం ఫలితంగానే ధరలు పెరిగాయి.

కొత్త పంట దిగుబడి రావడానికి కనీసం ఒకటి, రెండు నెలలు పడుతుందని రైతులు చెప్పారు. విత్తనాలు వేసిన మూడు నెలల తర్వాత వారానికి రెండు సార్లు టమోటాలు వినియోగంలోకి వస్తాయని తమిళనాడు అగ్రికల్చరల్ యూనివర్సిటీ అధికారులు తెలిపారు. టమోటా తోటలు కనీసం ఒకటి రెండు నెలల పాటు దిగుబడి ఇస్తాయని, అదీ కూడా ఆయా విత్తనాల వెరైటీ, భూమి, వాతావరణ పరిస్థితులను బట్టి ఉంటుందని చెబుతున్నారు.

2021-22లో దేశంలో 20 మిలియన్ టన్నుల టమోటాల దిగుబడి వచ్చింది. హైబ్రిడ్, లోకల్ టమోటాలు లభిస్తాయి. మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా, గుజరాత్ రాష్ట్రాల్లో ప్రధానంగా టమోటాలు పండిస్తారు.

రూ.3 కోట్ల వ్యయంతో ముస్లిం గ్రేవ్‌యార్డ్ నిర్మాణం : మంత్రి తలసాని

హైదరాబాద్, జూన్ 26:నగరంలోని బేగంపేట ఓల్డ్ కస్టమ్ ప్రాంతంలో ముస్లిం గ్రేవ్ యార్డ్ నిర్మాణానికి రూ.3 కోట్లను మంజూరు చేస్తామని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. నిర్మాణ పనులను జులై 1 వ తేదీన ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

ఆదివారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసంలో బేగంపేట కు చెందిన ముస్లిం ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శ్మశానవాటిక సమూనా ను జీహెచ్ఎంసీ ఈఈ సుదర్శన్ వివరించారు.

ముస్లిం ప్రతినిధులు మాట్లాడుతూ మృతదేహాలను ఎక్కడ ఖననం చేయాలో తెలియని అయోమయ పరిస్థితులను ఎదుర్కొన్నామని పేర్కొన్నారు . తమకు స్థలం కేటాయించాలని ఎన్నో సంవత్సరాల నుంచి కోరుతున్నా గత పాలకులు పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ ప్రాంతం నుంచి గెలిచి ముఖ్యమంత్రి, మంత్రిగా పని చేసిన నాయకులు సమస్యకు పరిష్కారం చూపలేకపోయారని అన్నారు.

మంత్రి మాట్లాడుతూ బేగంపేట పరిధిలో ఉన్న ముస్లింలకు గ్రేవ్ యార్డు లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడేవారని అన్నారు. సమస్యను మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లగా ఓల్డ్ కస్టమ్‌లో 2 ఎకరాల భూమిని మంజూరు చేయించినట్లు వివరించారు. ఈ సందర్భంగా ముస్లిం ప్రతినిధులు మంత్రిని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బేగంపేట డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు శ్రీహరి, నరేందర్, శేఖర్, బేగంపేట కు చెందిన ముస్లిం ప్రతినిధులు సలీం ఖాన్, నవాబ్, మక్బూల్, అబ్బాస్, వాహీద్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

మరో 1000 బస్సుల కొనుగోలుకు టీఎస్ఆర్టీసీ యోచన.. ఆర్టీసీ ఎండీ సజ్జన్నార్ వెల్లడి

హైదరాబాద్, జూన్ 26: మెరుగైన ప్రజా రవాణా వ్యవస్థ లక్ష్యంగా టీఎస్ ఆర్టీసీ మరో 1000 బస్సులను కొనుగోలు చేయనుంది. వచ్చే ఏడాది సెప్టెంబర్‌లోగా ఈ బస్సులు దశలవారీగా ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. అలాగే, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగర శివార్లలో భారీ సంఖ్యలో వెలుస్తున్న కాలనీలకు ప్రత్యేక కనెక్టివిటీ ఏర్పాటుకు ప్రణాళిక రూపొందిస్తోంది. ఈమేరకు సోమవారం టీఎస్ ఆర్టీసీ ఎండి మీడియా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన చిట్ చాట్‌లో పలు విషయాలను వెల్లడించారు. ఎప్పటి నుంచో నష్టాల బాటలో ఉన్న టీఎస్ ఆర్టీసీ ప్రయాణికుల ఆదరణతో ఇప్పుడిప్పుడే లాభాలు ఆర్జిస్తున్నదని పేర్కొన్నారు.

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక టెక్నాలజీని వాడుకుంటూ ఎప్పటికప్పుడు ప్రయాణికులను ఆకర్షించేందుకు కొత్త పథకాలను ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. రైళ్ల మాదిరిగా బస్సుల రాకపోకల వివరాలను ప్రయాణికులు తెలుసుకునేందుకు వీలుగా నగరంలోని ముఖ్యమైన బస్టాండ్లలో ఎలక్ట్రానిక్ డిస్ప్లే బోర్డులను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగుల సంక్షేమం లక్ష్యంగా ఇప్పటికే రావాల్సిన డీఏలు మంజూరు చేస్తున్నామనీ త్వరలోనే సిసిఎస్ నిధులు చెల్లించేందుకు రుణాల కోసం బ్యాంకులను సంప్రదిస్తున్నట్లు వెల్లడించారు.

రూ.100 చెల్లిస్తే 24 గంటలు ప్రయాణించే వీలున్న టీ-24 టికెట్లకు ప్రయాణికుల నుంచి విశేష స్పందన లభిస్తోందని చెప్పారు. అలాగే, 30 లేదా 40 కి.మీ.ల పరిధిలో రూ.50 టికెట్‌ను ప్రవేశపెట్టే దిశగా ఆలోచిస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటించిన విధంగా రూ.1500 కోట్లను టీఎస్ ఆర్టీసీకి విడుదల చేస్తున్నదనీ, అయినప్పటికీ కార్పొరేషన్ సొంతంగా ఆదాయం సమకూర్చుకునే యోచనలో ఉందన్నారు. టీఎస్ ఆర్టీసీ ప్రజలకు సుదూర ప్రాంతాలకు తక్కువ టికెట్ రేట్లకే మెరుగైన రవాణా సేవలు అందిస్తున్న దృష్ట్యా ప్రైవేటు బస్ ఆపరేటర్లు కూడా తమ దారిలోనే ప్రయాణిస్తున్నారని వెల్లడించారు.

నేడు మెగా రక్తదాన శిబిరాలు-101 ప్రాంతాల్లో క్యాంపులు

రక్తదానం పట్ల సిబ్బందిలో, ప్రజల్లో చైతన్యాన్ని కల్పిస్తూ టీఎస్ ఆర్టీసీ యాజమాన్యం కొన్నేళ్లుగా రక్తదాన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా 101 ప్రాంతాలలో బ్లడ్ క్యాంపులను ఏర్పాటు చేసింది. ఎంజీబీఎస్‌లో రక్తదాన శిబిరాన్ని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎండి విసి సజ్జన్నార్‌తో కలసి ప్రారంభించనున్నారు.

ఈ సందర్భంగా చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎండి సజ్జన్నార్ రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రతీ విద్యా సంస్థ నుంచి 20 నుంచి 30 మంది విద్యార్థులు పాల్గొని రక్తదాన శిబిరాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రేపటి భవిష్యత్ కోసం ప్రతీ ఇంట్లోనూ ఒక రక్తదాతను తయారు చేయాల్సిన అసవరం ఉందన్నారు. ఆ దిశగా బాల్యం నుంచే రక్తదానం గురించి పిల్లలకు తల్లిదండ్రులు వివరించాలనీ, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తోన్న ఈ రక్తదాన శిబిరాలకు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులతో పాటు రెడ్ క్రాస్ సొసైటీ కూడా టీఎస్ ఆర్టీసీకి సహకరించనున్నాయనీ, అలాగే, తమ స్నేహితులు, బంధువులు, ప్రయాణికులు ఉదారంగా రక్తదానం చేసేలా ఉద్యోగులు కృషి చేయాలని కోరారు.

ముందస్తు రిజర్వేషన్ చార్జీలు తగ్గింపు

సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల ఆర్థిక భారం తగ్గించేందుకు ముందస్తు రిజర్వేషన్ చార్జీలను టీఎస్ ఆర్టీసీ సవరించింది. రిజర్వేషన్ నదుపాయం ఉన్న ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ, ఏసీ సర్వీసుల్లో చార్జీలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. ఎక్స్‌ప్రెస్, డీలక్స్ సర్వీసుల్లో 350 కి.మీ.ల లోపు రూ.20గా, 350 ఆపై కి.మీ.కు రూ.30గా నిర్ణయించింది. సూపర్ లగ్జరీ, ఏసీ సర్వీసుల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకుంటే రూ.30 వసూలు చేయనుంది.

టీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌కు మంచి స్పందన ఉందనీ, ప్రతీ రోజు సగటున 15 వేల వరకు తమ టికెట్లను ప్రయాణికులు రిజర్వేషన్ చేసుకుంటున్నారని టీఎస్ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎండి విసి సజ్జన్నార్ తెలిపారు. వారికి ఆర్థిక భారం తగ్గించేందుకు ముందస్తు రిజర్వేషన్ చార్జీలను తగ్గించడం జరిగిందనీ ఈ నదుపాయాన్ని ప్రయాణికులందరూ ఉపయోగించుకుని సంస్థను ఆదరించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఫేమస్ యూట్యూబ్ కమెడియన్ మృతి..!

న్యూఢిల్లీ, జూన్ 26: ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ప్రముఖ యూట్యూబ్ కమెడియన్ దేవరాజ్ పటేల్ తెలిబంధ పోలీస్‌స్టేషన్ పరిధిలోని లభండి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అదుపుతప్పి వేగంగా వచ్చిన లారీ బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో దేవరాజ్ పటేల్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సీఎం భూపేష్ బఘేల్‌తో భేటీ సందర్భంగా పటేల్ వీడియో రూపొందించారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దాంతో రాత్రికి రాత్రే ఫేమస్ అయ్యాడు.

దేవరాజ్ పటేల్ ప్రసిద్ధ యూట్యూబర్ భువన్ బామ్‌తో కలిసి 2021 సంవత్సరంలో కామెడీ డ్రామా వెబ్ సిరీస్ ధింధోరాలో పని చేశాడు. యూట్యూబర్ మృతిపై సీఎం భూపేష్ బఘెల్ ప్రగాఢ సంతాపం పేర్కొన్నాడు. 'దిల్ సే బడా లగ్తా హై'తో కోట్లాది మంది ప్రజల్లో తన స్థానాన్ని సంపాదించుకున్న దేవరాజ్ పటేల్ మనందరినీ విడిచి వెళ్లిపోయారని ట్వీట్ చేశారు. చిన్న వయసులోనే అద్భుత ప్రతిభావంతున్ని కోల్పోవడం చాలా బాధాకరమని చెప్పాడు. అతని మరణాన్ని తట్టుకునే శక్తి కుటుంబీకులకు, ఆత్మీయులకు ఇవ్వాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.

క్షుద్రపూజలు చేయిస్తున్నాడని హత్యకు కుట్ర..

హైదరాబాద్, జూన్ 26:కుటుంబంలో జరుగుతున్న గొడవలకు తన తోడల్లుడే కారణమని కక్ష పెంచుకున్న ఓ వ్యక్తి తన స్నేహితులతో కలిసి హత్యకు ప్లాన్ వేశాడు. విశ్వసనీయ సమాచారం మేరకు ఫలక్‌నుమా పోలీసులు ఆ ముగ్గురు నిందితులతో పాటు మరో బాలుడిని అదుపులోకి తీసుకొని కుట్రను భగ్నం చేశారు. ఫలక్‌నుమాలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య వివరాలు వెల్లడించారు. ఫారూఖ్‌నగర్‌కు చెందిన మీర్ అష్ఫాక్ అలీ అలియాస్ అమీర్‌ఖాన్ (27) వ్యాపారి. అష్ఫాక్ అలీ తోడల్లుడు నజీమ్. వీరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. నజీమ్ భార్య ఇంటిలో క్షుద్రపూజలు చేస్తుందనే ప్రచారం కూడా ఉంది. ఈ మధ్య కాలంలో మీర్ అష్ఫాక్ అలీ ఇంట్లో నిత్యం గొడవలు జరుగుతున్నాయి. సంతానం కూడా కలగడంలేదు. కుటుంబ సభ్యులు కూడా అనారోగ్యంతో ఉంటున్నారు. వీటన్నింటికీ నజీం చేస్తున్న క్షుద్రపూజలే కారణమని కోపం పెంచుకున్నాడు. నజీంను హత్య చేస్తే కుటుంబం క్షేమంగా ఉంటుందని అష్ఫాక్ అలీ భావించాడు. ఇందుకు తన స్నేహితులైన మహ్మద్ సుబాన్‌ఖాన్(19), మహ్మద్ జమాల్‌ఖాన్(19), ఇమ్రాన్, ఫర్హాన్, చోట ఫర్హాన్, మైనర్‌తో కలిసి హత్యకు ప్లాన్ వేశాడు. ఈ విషయం పోలీసులకు తెలియడంతో ఫలక్‌నుమా ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర బృందం హత్యకు కుట్ర పన్నిన అష్ఫాక్ అలీతో పాటు మరో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. మరో బాలుడిని అరెస్ట్ చేసి జువైనల్ హోంకు తరలించారు. కుట్రలో భాగమై పరారీలో ఉన్న నిందితుల కోసం గాలిస్తున్నారు. నాందేడ్‌లో కొనుగోలు చేసిన కత్తులను స్వాధీనం చేసుకున్నారు. కేసును ఫలక్‌నుమా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ సమావేశంలో ఏసీపీ షేక్ జహంగీర్‌తోపాటు ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర, ఎస్ఐలు నాగరాజ్, రవికుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నగర శివారులో బద్రీనాథ్ ఆలయం

హైదరాబాద్, జూన్ 26:నగర శివారులో బద్రీనాథ్ ఆలయం రూపుదిద్దుకుంది. ఉత్తరాఖండ్ బద్రీనాథ్ ఆలయాన్ని పోలిన ఆలయాన్ని దక్షిణ బద్రీనాథ్ పేరుతో మేడ్చల్ మండల పరిధిలోని రావల్‌కోల్ గ్రామ శివారులో నిర్మించారు. హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ఉత్తరాఖండ్ వాసులు ఉత్తరాఖండ్ కల్యాణి సంస్థ పేరుతో సొసైటీని ఏర్పాటు చేసుకొని, నిధులను సమకూర్చుకున్నారు. ఆ నిధులతో నగరానికి సమీపంలో ఉన్న సిద్ధిపేట జిల్లా బండ మైలారం, మేడ్చల్ జిల్లా మేడ్చల్ మండలం రావల్‌కోల్ శివారులో 1550 గజాల స్థలంలో విశాలమైన ప్రాంగణంతో బద్రీనాథ్ ఆలయాన్ని ఏర్పాటు చేశారు. అందులో ఆలయాన్ని 750 గజాల స్థలంలో నిర్మించారు.

ఘనంగా ప్రతిష్ఠాపనోత్సవాలు

ఆలయ నిర్మాణం పూర్తి కావడం ఉత్తరాఖండ్ సంస్థాన్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాపనోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం కలశ యాత్ర, గాయత్రీ హవన్ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి స్థానికులతో హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో ఉన్న ఉత్తరాఖండ్ వాసులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. వేలాది మంది మహిళలు, చిన్నారులు తరలివచ్చి, ఆలయాన్ని దర్శించుకోవడంతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ఠ ఈ నెల 29న నిర్వహించనున్నట్టు తెలిపారు. రానున్న రోజుల్లో ఆలయం ఆధ్మాతిక కేంద్రంగానే కాకుండా పర్యాటక ప్రాంతంగా వృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో విక్రమ్‌సింగ్ రావత్, రోషన్ సింగ్ నేగి, అనిల్ బండారి, రికేశ్ పెట్వాల్, అనిల్ సింగ్ మాల్, బలవీర్ తదితరులు పాల్గొన్నారు

కుప్పంలో భారీ పేలుడు - ఇల్లు ధ్వంసం- దంపతులకు తీవ్ర గాయాలు

అమరావతి, జూన్ 26:జిల్లా. కుప్పంలో భారీ పేలుడు కలకలం రేపింది. ఓ ఇంట్లో నాటుబాంబు పేలడంతో ఇద్దరికీ తీవ్ర గాయాల య్యాయి. ఆ ఇంట్లోని మురుగేష్, ధనలక్ష్మి దంపతులు తీవ్రంగా గాయ పడ్డారు. వీరిని ఆసుపత్రికి తరలిం చారు. పేలుడు సమాచారం తెలియడం తో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు పేలుళ్లపై దర్యాప్తు చేస్తు న్నారు. పేలుడుకు కారణం నాటుబా ంబులా, జిలెటిన్ స్టిక్సా అనేది తేలాల్సి ఉంద న్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంట ముందు నాటుబాంబులు పెట్టి నట్లు సమాచారం. పేలుడు ధాటికి ఇల్లు పూర్తిగా ధ్వంసమయ్యింది. వీరిని టార్గెట్ చేసే పేలుళ్లకు పాల్పడ్డారా లేక ఇంకేదైనా కారణముందా తేలాల్సి ఉంది.

నేటి నుంచి ఉజ్జయినీ ఘటోత్సవాలు

హైదరాబాద్, జూన్ 26: సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి జాతరలో భాగంగా ప్రధాన ఘట్టమైన ఘటోత్సవం నేటి నుంచి ప్రారంభం కానున్నదని ఆలయ ఈవో గుత్తా మనోహర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు దేవాలయం నుంచి పసుపు కుంకుమలతో అమ్మవారి విగ్రహాన్ని కర్బలా మైదాన్ వద్దకు తీసుకు వెళ్లి అక్కడ ఘటం తయారు చేస్తారని తెలిపారు. అనంతరం సాయంత్రం ఏడు గంటలకు కర్బలామైదాన్ నుంచి ఊరేగింపుగా అమ్మవారి ఘటాన్ని దేవాలయానికి తీసుకువస్తారని పేర్కొన్నారు. దేవాలయంలో ఇప్పటికే ఏర్పాట్ల పనులు ప్రారంభమైనట్టు వివరించారు. జాతరకు వచ్చే భక్తులందరికీ అమ్మవారి దర్శనం ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

ఈ ఘటోత్సవాన్ని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ దేవాలయం ప్రాంగణంలో మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభిస్తారని ఈవో తెలిపారు. ఆదివారం ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి ఘటం మధ్యాహ్నం రెండు గంటలకు దేవాలయం నుంచి బయలు దేరి కర్బలామైదానంలో అలంకరణ పూర్తి చేసుకొని రాత్రి పది గంటలకు ఆలయానికి చేరుకుంటుంది. 26 న హిమంబావి, డొక్కలమ్మ దేవాలయం ప్రాంతాల్లో ఊరేగింపు, 27 న కళాసీగూడ, 28న సల్లగుట్ట, 29న పాన్‌బజార్, 30న ఓల్డ్ బోయిగూడ, 1 వ తేదీన రంగ్రేజీ బజార్, 2న చిలకలగూడ, 3న ఉప్పర బస్తీ, 4న కుమ్మరిగూడ, 5న రెజిమెంటల్‌బజార్, 6న దేవాలయంలోనే ఘటం ఉంటుందని, 7న బోయిగూడ ఏరియాకు ఉదయం పది గంటలకు దేవాలయం నుంచి బయలుదేరి 8వ తేదీన రాత్రి 7 గంటల వరకు చేరుకుంటుందని, 9 వ తేదీన అమ్మవారికి బోనాలు, 10న రంగం వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

శ్రీ త్యాగరాయ గాన సభ సౌజన్యంతో

అందరికీ ఆహ్వానము

AKSHAGNA PUBLICATION

అక్షజ్ఞ పబ్లికేషన్స్ ప్రచురించిన ముళ్ళపూడి వారి కథాసంపుటి

ఆవిష్కరణ

హాస్యానందం

నిర్వహించిన శ్రీ ముళ్ళపూడి హాస్య కథల పోటీ విజేతలకు బహుమతి ప్రదానం

బహుమతి పొందిన కథల సంపుటి ఆవిష్కరణ

ప్రముఖ రచయిత శ్రీముళ్ళపూడి వెంకటరమణ 92వ పుట్టిన రోజు వేడుకలు

తేదీ 29.06.2023 గురువారం ఉదయం10 గంటలకు

వేదిక కళా సుబ్బారావు కళా వేదిక శ్రీ త్యాగరాయ గాన సభ, హైదరాబాద్

డా॥ శరత్ కుమార్ చే బాపూరమణల చిత్రగీత నృత్యాంజలి

మీతో పాటు పాల్గొనే ముఖ్య అతిథులు

శ్రీ ఓలేటిపార్వతీశం ప్రముఖ కవి- ప్రాసంగికులు

శ్రీ శివనాగేశ్వర రావు ప్రముఖ సినీ దర్శకులు

శ్రీ బి.గోపాల్ యాదవ్ సమతాగోపాల్ కళా నిలయం

శ్రీమతి భావరాజు పద్మిని ప్రముఖ కవయిత్రి-పబ్లిషర్

శ్రీమతి ముళ్ళపూడి శ్రీదేవిగారు తొలి కాపీ స్వీకరించి, విజేతలకి బహుమతి ప్రదానం చేస్తారు.

శ్రీ పి.రాము హాస్యానందం సంపాదకులు

శ్రీ వెంకట్ అక్షజ్ఞ పబ్లికేషన్స్

వ్యాఖ్యాత శ్రీ బి.ఎస్.శర్మ

నిర్వహణ కళారత్న బ్రిం

ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలి

-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల, జూన్ 26:(నేటినిజం ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులు, ఫిర్యాదులకు సంబంధిత అధికారులు స్పందించి, సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. సోమవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు బి. సత్య ప్రసాద్, ఎన్. ఖిమ్యా నాయక్ తొ కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుందని అన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలించి, అట్టి దరఖాస్తులకు సాధ్యమైనంత త్వరగా పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 49 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో డి. ఆర్. వో శ్రీనివాస్ రావు, వేములవాడ ఆర్. డి. వో. పవన్ కుమార్, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ నెలలో జిల్లాలకు 27 వేల మెట్రిక్ టన్నుల యూరియా: వ్యవసాయ శాఖ కార్యదర్శి

హైదరాబాద్, జూన్ 26: తెలంగాణలోని అన్ని జిల్లాలకు ఈ నెల 27 వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయాలని వ్యవసాయ శాఖ సెక్రెటరీ ఎం. రఘునందన్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ సెక్రెటరీ ఎం రఘునందన్ రావు, ఫర్టిలైజర్ జేడీఏ రాములు రామగుండంలోని రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ RFCLను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖీఈఅఒ ఉత్పత్తి చేసిన యూరియాను తెలంగాణ జిల్లాలకు సరఫరా చేయాలన్నారు. RFCL అధికారులు, మార్కెటింగ్ అధికారులతో సంయుక్తంగా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. RFCL ప్లాంట్ జూన్ నెలలో 15 రోజులు యూరియాను ఉత్పత్తి చేయలేదని, తొలకరి వానల కారణంగా జూలై, ఆగస్టు నెలల్లో యూరియా వినియోగం అధికంగా ఉంటుందని అన్నారు. ఫర్టిలైజర్ కంపెనీల నుంచి సప్లయ్ ప్లాన్ ప్రకారం యూరియాని పంపాల్సిందిగా ఆయా కంపెనీలను ఆదేశించినట్లు తెలిపారు. RFCL యజమాన్యం కూడా జూన్ నెలలో తెలంగాణకు రావాల్సిన 27 వేల మెట్రిక్ టన్నుల ఎరువులను పంపిణీ చేస్తామని హామీ ఇచ్చింది. అనంతరం వ్యవసాయ శాఖ సెక్రెటరీ చిన్న కల్యాల రైతు వేదికలో వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు, వ్యవసాయ అధికారులు, ఏడీఏలతో సమావేశం ఏర్పాటు చేసి, వ్యవసాయ శాఖ పథకాలపై ఏఈఓలో అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో దోమ ఆదిరెడ్డి ఏడీఏ శ్రీనాథ్, కాంతారావు, ఖీఈఅఒ యజమాన్యం పాల్గొన్నారు.

ఎంక్యూ-9బి డ్రోన్‌ల కొనుగోలు: ఊహాజనిత వార్తలను నమ్మొద్దు

న్యూఢిల్లీ, జూన్ 26:దేశ రక్షణ పరికరాల కొనుగోలు మండలి (డీఏసీ), ఈ నెల 15న, రిమోట్ పద్ధతిలో నిర్వహించే ఎయిర్‌క్రాఫ్ట్ వ్యవస్థల (ఆర్‌పీఏఎస్) కొనుగోలుకు (ఏవోఎన్) ఆమోదం తెలిపింది. 31 ఎంక్యూ-9బి (16 ఆకాశ రక్షణ, 15 సముద్ర రక్షణ) హై ఆల్టిట్యూడ్ లాంగ్ ఎండ్యూరెన్స్ (హేల్) ఆర్‌పీఏఎస్‌ల కోసం వచ్చిన ప్రతిపాదనను ఆమోదించింది.

విదేశీ రక్షణ పరికరాల అమ్మకాలు (ఎఫ్ఎంఎస్) మార్గం ద్వారా సైనిక అవసరాల కోసం అమెరికా నుంచి ఈ కొనుగోళ్లు చేస్తారు. అనుబంధ పరికరాలతో పాటు సేకరించాల్సిన యూఏవీల సంఖ్య కూడా ఏవోఎన్‌లో ఉంది.

అమెరికా ప్రభుత్వం అంచనా వేసిన 3,072 మిలియన్ డాలర్ల వ్యయానికి అనుగుణంగా ఏవోఎన్ ఉంది. అమెరికా ప్రభుత్వం నుంచి విధానపరమైన ఆమోదం లభించిన తర్వాత తుది ధర నిర్ణయిస్తారు. రక్షణ మంత్రిత్వ శాఖ (ఎంవోడీ), ఇతర దేశాలకు జనరల్ అటామిక్స్‌ను (జీఏ) అందించే అత్యుత్తమ ధరతో కొనుగోలు వ్యయాన్ని పోల్చి చూస్తుంది.

ఈ కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగుతోంది, ముందుగా నిర్దేశించిన విధానం ప్రకారం పూర్తవుతుంది.

ఎఫ్ఎంఎస్ విధానంలో, అమెరికా ప్రభుత్వానికి అభ్యర్థన లేఖ (ఎల్‌వోఆర్) పంపుతారు. అందులో, సైనిక అవసరాలు, పరికరాల వివరాలు, సేకరణ నిబంధనలు ఉంటాయి. ఎల్‌వోఆర్ ఆధారంగా, అమెరికా ప్రభుత్వం ఉ భారత రక్షణ శాఖ ఆఫర్ ఉ అంగీకార లేఖను (ఎల్‌వోఏ) ఖరారు చేస్తాయి. అమెరికా ప్రభుత్వం అందించే ధర, నిబంధనలకు అనుగుణంగా పరికరాల వ్యయం, సేకరణ నిబంధనలను చర్చల ద్వారా ఖరారు చేస్తారు.

పరికరాల ధర, కొనుగోలు నిబంధనల గురించి సామాజిక మాధ్యమల్లో కొన్ని ఊహాజనిత వార్తలు వచ్చాయి. ఇవి అనాలోచితమైనవి, వేరే ఉద్దేశాలతో, సేకరణ ప్రక్రియను నిర్వీర్యం చేసే లక్ష్యంతో ఉన్నాయి. కొనుగోలు ధర, ఇతర నిబంధనలు, షరతులు ఇంకా ఖరారు కాలేదు. చర్చల ద్వారా ఖరారు అవుతాయి. ఈ విషయంలో, సాయుధ బలగాల నైతికతపై, కొనుగోలు ప్రక్రియపై ప్రతికూల ప్రభావం చూపే తప్పుడు వార్తలు/తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి.

సీఎం కేసీఆర్ పర్యటనకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి: మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

ఆసిఫాబాద్, జూన్ 26: ఈ నెల 30న జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన ఉన్నందున అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి స్థానిక అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనం, జిల్లా పోలీసు కార్యాలయ భవనాలను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్ బాజ్ పాయి, జిల్లా ఎస్పీ సురేష్ కుమార్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కోవ లక్ష్మి, శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్, సిర్పూర్ శాసనసభ్యులు ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప తదితరులు మంత్రి వెంట ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం పర్యటన ఖరారు అయినందున సంబంధిత ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

రక్షణ చర్యలు, భోజన వసతి, ట్రాఫిక్ నియంత్రణ తదితర పూర్తిస్థాయి ఏర్పాట్లను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో చేయాలని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సూచించారు. పర్యటనను విజయవంతం చేసే దిశగా అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

డెయిరీ డెవలప్మెంట్ చైర్మన్ సోమ భరత్ కుమార్‌తో.. ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ భేటి

కరీంనగర్, జూన్ 26: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సోమా భరత్ కుమార్ తో.. హైదరాబాద్ లో ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు, తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పలు రాజకీయ అంశాలపై భేటి అయ్యారు. కరీంనగర్ కు సంబంధించిన పలు కీలక అంశాలపై కూలంకషంగా చర్చ జరిపిన అనంతరం గులాం అహ్మద్ హుస్సేన్, సోమ భరత్ కుమార్ ను ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం జేఏసీ జిల్లా అధ్యక్షుడు షేఖ్ అబూ బకర్ ఖాలీద్, న్యాయవాది కొండాడి సుధాకర్ రావు, ఎంఐఎం జాయింట్ సెక్రటరీ హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, హాఫీజ్ ఫసియుద్దీన్ ఖాలీద్ తదితరులు ఉన్నారు.

నిరుపేద దళిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ గోలి మోహన్

- డాక్టర్ గోలి మోహన్ కి కృతజ్ఞతలు తెలిపిన రాగోజిపేట గ్రామస్తులు

రాజన్న సిరిసిల్ల, జూన్ 26:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గం భీమారం మండలం రాగోజిపేట గ్రామానికి చెందిన కొంపల్లి రవి ఇటీవల హఠాన్మరణంతో కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగాలేదని గ్రామస్తులు డాక్టర్ గోలి మోహన్ దృష్టికి తీసుకురాగా సోమవారం రాగోజిపేట గ్రామంలోని వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించి రవి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. రవికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారని వారికి ఎలాంటి భూమి, స్వంత ఇల్లు లేదని తెలపడంతో డాక్టర్ గోలి మోహన్ వెంటనే స్పందించి వారి కుమార్తె చదువుకు సహాయం చేస్తానని భరోసా ఇస్తూ త్వరలోనే రవి భార్య కు ఉద్యోగ అవకాశాన్ని కల్పిస్తానని చెప్పారు. రాబోయే రోజుల్లో వేములవాడ నియోజకవర్గంలోని ప్రతి దళిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటానని రాగోజిపేట గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి మరియు యువకులకు చదువు, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని ఈ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ దళిత కుటుంబాలను ఎవరూ ఆదుకోరని అలాంటిది మేము విషయం చెప్పగానే మా కోరికను మన్నించి ఈరోజు రాగోజిపేట గ్రామానికి వచ్చి ఆర్థిక సహాయం అందించినందుకు మా గ్రామ ప్రజల తరఫున డాక్టర్ గోలి మోహన్ కి కృతజ్ఞతలు తెలిపారు. మీలాంటి నాయకుడికి వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యునిగా మా మద్దతును ఇస్తామని తెలిపారు. గ్రామస్తుల ద్వారా గ్రామంలోని సమస్యలను తెలుసుకుని రాబోయే రోజుల్లో తప్పకుండా ఈ రాగోజిపేట గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని డాక్టర్ గోలి మోహన్ అన్నారు. నిరుపేద దళిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఉద్యోగ భద్రతకు హామీ ఇచ్చిన డాక్టర్ గోలి మోహన్ కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపా

మహారాష్ట్రలో కూడా దిగ్విజయంగా బీఆర్ఎస్ ను ముందుకు నడిపిస్తున్నా సీఎం కెసిఆర్.

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్.

సంగారెడ్డి జూన్ 26 (నేటి నిజం ప్రతినిధి) ముఖ్యమంత్రి కేసీఆర్ మన రాష్ట్రంలోనే కాక మహారాష్ట్రలో కూడా దిగ్విజయంగా బీఆర్ఎస్ ను ముందుకు నడిపిస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ వ్యాఖ్యానించారు.

ముఖ్యమంత్రి కెసిఆర్ మహారాష్ట్రలో జరుగబోయే సభకు భారీ ఖాన్వాయ్ లతో వెళుతున్న సందర్భంగా ఇస్నాపూర్ లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ నాయకులు, కార్యకర్తలతో భారీగా పార్టీ జెండాలతో ఘన స్వాగతం పలికారు. దీనికి ముఖ్యమంత్రి కేసీఆర్ నీలం మధు ముదిరాజ్ కు చేయి ఊపుతూ సాదరంగా ముందుకు సాగారు. రాష్ట్రంలోనే కాక దేశంలో కూడా కీలక నేతగా మారనున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు ఇతర రాష్ట్రాల నాయకులు సైతం అందరి చూపు బీఆర్ఎస్ వైపే ఉందని తెలిపారు. మూడోసారి ముఖ్యమంత్రి అవ్వడమే కాకుండా దేశంలో పెను సంచలనాలు తీసుకొస్తారని తెలిపారు జాతీయ పార్టీగా అతి త్వరగా ఎదిగి దేశ ప్రజలకు మంచి భవిష్యత్తు ఇస్తుందని తెలిపారు ప్రజలు కూడా వారి సంక్షేమం చూసే నాయకుడిని వదులుకోబోరని ఆయన తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ ప్రజలు ఆయన వెంట ఉండి బీఆర్ఎస్ ను అఖండ విజయంతో గెలిపిస్తారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వేల సంఖ్యలో బిఆర్ఎస్ కార్యకర్తలు,ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

రాజన్న సిరిసిల్ల, జూన్ 26:(నేటినిజం ప్రతినిధి): మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా చందుర్తి మండలకేంద్రలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై సోమవారం అవగాహన కలిపించారు. ముఖ్య అతిథిగా ఎంపీడీవో రవీందర్ ఎస్సై జిల్లాల రమేష్ డిప్యూటీ తాసిల్దార్ లీల పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి చెడు అనేదానిపై న అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలకు మాదకద్రవ్యాలకు అలవాటు పడితే జీవితం నరకంగా మారుతుందని, యువత మాదకద్రవ్యాల వైపు వెళ్లకుండా చదువులో క్రీడల్లో రాణించాలని కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలనకై రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమలు చేపడుతుందని అన్నారు. మత్తు పదార్థాలకు బానిసై ఎంతో మంది జీవితాలను వృధా చేసుకుంటున్నారని అన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో, ఐసీడీఎస్ సూపర్వైజర్ శంకరమ్మ, ఐకెపి ఎపిఎం రజిత రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవి అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే లక్ష్యం:జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, జూన్ 26:(నేటినిజం ప్రతినిధి): అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించి బాధ్యతలకు సత్వర నయం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే గ్రీవెన్స్ ముఖ్య లక్షమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకార్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 34 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూబాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమంనిర్వహిసున్నామని, అందులో భాగంగా సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 34 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు.

ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

పొంగులేటి చేరికను స్వాగతిస్తున్నాను.. - రేణుకా చౌదరి

న్యూఢిల్లీ, జూన్ 26: పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌లో చేరడాన్ని స్వాగతిస్తున్నానని మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరి అన్నారు. ఏఐసీసీ కార్యాలయానికి వెళ్లడానికి ముందు ఆమె ఏఐసీసీ తెలంగాణ ఇంఛార్జి మాణిక్ రావ్ ఠాక్రేతో భేటీ అయ్యి పొంగులేటి చేరికపై తన అభిప్రాయం వెల్లడించారు. రాహుల్ గాంధీతో భేటీకి వెళ్లడానికి ముందు పొంగులేటి, రేణుక చౌదరితో సమావేశమయ్యారు. వివిధ అంశాలపై వారిద్దరూ అరగంటసేపు చర్చించారు. అనంతరం రేణుక మీడియాతో మాట్లాడుతూ తాను పొంగులేటిని వ్యతిరేకించినట్టు ఎవరు చెప్పారు? నేను ఎక్కడైనా మాట్లాడానా? అని ప్రశ్నించారు. ఏ స్థానం నుంచి ఎవరు పోటీ చేయాలనేది తాము అనుకుంటే సరిపోదని అధిష్టానం నిర్ణయిస్తుందని తెలిపారు. తాను పార్లమెంటుకు పోటీ చేస్తానో, అసెంబ్లీకి పోటీ చేస్తానో ఎవరికి తెలుసు అన్నారు. పార్లమెంటుకు, అసెంబ్లీకి ఒకేసారి ఎన్నికలు జరగవచ్చని ఆమె జోస్యం చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒక్కటేనని రేణుక నొక్కి చెప్పారు. కాంగ్రెస్ నేతలకు కేసీఆర్ పాకెట్ మనీ ఇస్తున్నారన్న బండి సంజయ్ ఎవరి దగ్గర పాకెట్ మనీ తీసుకుంటున్నారో తెలీదా అంటూ ఎద్దేవా చేశారు. కోవర్టులు అన్ని పార్టీల్లోనూ ఉన్నారన్న ఆమె, రాజకీయ వ్యవస్థలో కోవర్టులు ఒక భాగమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌లోనూ కోవర్టులు ఉన్నారని, అయినా వారితో నష్టం లేదని చెప్పారు.

ఆర్ట్స్ కళాశాల విద్యార్థికి రాష్ట్రంలో పి ఈ సెట్టులో మొదటి ర్యాంక్

హన్మకొండ, జూన్ 26: (నేటినిజం ప్రతినిధి): రాష్ట్రవ్యాప్తంగా 2023 -24 విద్యా సంవత్సరానికి గా మాస్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్(పీఈ సెట్) లో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బి. ఎ ఫైనల్ ఇయర్ పూర్తిచేసిన గుర్రం దేవాకు రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు వచ్చిందని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య తెలిపారు. ఈ మేరకు సోమవారం విద్యార్థిని ప్రిన్సిపల్ కార్యాలయంలో ఘనంగా శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే సాధించలేనిది ఉండదని, ఉండదని విద్యతోపాటు క్రీడారంగంలో కూడా అత్యంత కీలకమైందని ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్ సాధించడం కళాశాలకే గర్వకారణం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆచార్యులు శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు డాక్టర్. కర్ణాకర్ రావు, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ జితేందర్, డాక్టర్ సదాశివ, డాక్టర్ పుల్ల రమేష్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ రూరల్ ఎమ్మార్వోగా విజయలలిత

రాజన్న సిరిసిల్ల, జూన్ 26:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం తహశీల్దార్ గా విజయలలిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయానికి చేరుకున్న ఎమ్మార్వోకు, సిబ్బంది పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతకముందు కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ వహీద్, ఆర్ఎస్ఐ అంజద్, సీనియర్ అసిస్టెంట్ సృజన, జూనియర్ అసిస్టెంట్ బాలు, సిబ్బంది ఉన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.